Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

శనివారం, సెప్టెంబరు 27, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## తెలంగాణ కొత్త డీజీపీగా శివధర్‌రెడ్డి



**హైదరాబాద్:** తెలంగాణ కొత్త డీజీపీగా శివధర్‌రెడ్డిని నియమించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ మేరకు శుక్రవారం(సెప్టెంబర్ 26 వ తేదీ) ఉత్తర్వులు జారీ చేసింది. 1994 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన శివధర్‌రెడ్డి.. ప్రస్తుతం తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పని చేస్తున్నారు. అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ డీజీపీగా శివధర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. డీజీపీ స్వస్థలం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్. తనను డీజీపీగా నియమించినందుకు సీఎం రేవంత్‌ను కలిశారు శివధర్‌రెడ్డి. దీనిలో భాగంగా సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు శివధర్‌రెడ్డి.

# నేడే స్థానిక షెడ్యూల్!

- దాంతోపాటే నోటిఫికేషన్ కూడా..
- బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పన జీవో జారీ చేసిన ప్రభుత్వం
- స్థానిక ఎన్నికల నిర్వహణకు ఆదేశిస్తూ ఎస్ఈసీకి లేఖ
- 15 నుంచి 18 రోజుల్లోనే ఎన్నికలు నిర్వహించాలన్న సర్కారు!
- పీఆర్ శాఖ అన్ని ఏర్పాట్లూ చేసుకోవాలన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్: రాష్ట్రంలో స్థానిక ఎన్నికల దిశగా కీలక ముందడుగు పడింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జీవో ఆధారంగా వెంటనే స్థానిక ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం తెలియజేయడంతో పాటు వచ్చే 15 నుంచి 18 రోజుల్లో ఈ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశిస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ)కు ప్రభుత్వం లేఖ (కాంకరెన్స్) పంపించినట్టు విశ్వసనీయ సమాచారం. ఈ ఆదేశాలకు అనుగుణంగా ఎస్ఈసీ శనివారం ఒకేసారి ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది.

**నేడు ఎస్ఈసీ కీలక భేటీ**

శనివారం ఉదయం 11 గంటలకు ఎన్నికల ఏర్పాట్లపై ఎస్ఈసీ కార్యాలయంలో సీఎస్, డీజీపీ, పీఆర్, రెవెన్యూ, ఇతర శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో కమిషనర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో అన్ని అంశాలపై పూర్తి స్పష్టత వచ్చాక, ఎన్ని విడతల్లో ఎన్నికలు నిర్వహించాలనే దానిపై నిర్ణయం తీసుకుని, సాయంత్రానికల్లా ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేస్తారని సమాచారం. షెడ్యూల్ విడుదలైతే వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో (హైదరాబాద్, మేడ్చల్ పట్టణ జిల్లాలు మినహా) ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎలక్షన్ కోడ్) అమల్లోకి వస్తుంది. అదే జరిగితే మూడురోజుల వ్యవధిలోనే అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరిస్తారని తెలుస్తోంది. గ్రామ పంచాయతీల వారీగా, వార్డుల వారీగా ఫొటోలతో కూడిన ఓటర్ల జాబితాలు ఎస్ఈసీ వెబ్‌సైట్ 'టీ%-%పోల్'లో ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి. ఎన్నికల విధులపై సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి. బ్యాలెట్ పేపర్ల ముద్రణకు చేయాల్సిన ఏర్పాట్లతో పాటు బ్యాలెట్ బాక్సులు సమకూర్చుకోవడం వంటి ఏర్పాట్లకూ ఎస్ఈసీ గతంలోనే చర్యలు చేపట్టింది. బ్యాలెట్ బాక్స్‌లు భద్రపరచడం, కౌంటింగ్ కేంద్రాలు, పోలీసు భద్రత తదితరాలపై కసరత్తు పూర్తిచేసింది.

**ఏ ఎన్నికలు ముందు?**

మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు ముందు నిర్వహిస్తారా? లేక గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారా? అన్న దానిపై ప్రభుత్వ పరంగా పూర్తి స్పష్టత రావాల్సి ఉంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నందున..వాటి ద్వారా రాజకీయంగా లబ్ధి పొందేందుకు వీలుగా తొలుత పార్టీ గుర్తులపై జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరిపేందుకే మొగ్గుచూపొచ్చని సమాచారం. ఈ ఎన్నికలు ముగిశాక వారం రోజుల వ్యవధిలోనే గ్రామపంచాయతీ

మిగతా 2వ పేజిలో

# బీఆర్ఎస్ అభ్యర్థిని ఖరారు

- జూబ్లీహిల్స్ అభ్యర్థిగా సునీతాగోపీనాథ్..
- బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్
- సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో త్వరలో ఉప ఎన్నిక
- అభ్యర్థిత్వం ఖరారుపై పార్టీ సీనియర్ నేతలతో చర్చించిన కేసీఆర్
- సుదీర్ఘ కసరత్తు అనంతరం సునీతాగోపీనాథ్ పేరు ఖరారు



**హైదరాబాద్, బంజారాహిల్స్:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాగంటి సునీతా గోపీనాథ్ పేరును ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణం కారణంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి త్వరలో ఉప ఎన్నిక జరగనున్నది. ఈ నేపథ్యంలో పార్టీ అభ్యర్థిని ఖరారు చేసేందుకు శుక్రవారం కేసీఆర్.. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, పద్మారావుగౌడ్ తదితర నేతలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సైతం ఈ సమావేశానికి హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, వైద్య పరీక్షల నేపథ్యంలో ఆయన హాజరు కాలేకపోయారు. పార్టీ అభ్యర్థి ఎంపికపై పార్టీ నేతలతో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. పలువురు అభ్యర్థిత్వాలపై లోతుగా పరిశీలించారు. వచ్చే ఉప ఎన్నికల్లో ఎవరిని నిలబెడితే సానుకూల ఫలితం వస్తుంది? దానికి సరైన అభ్యర్థి ఎవరు? అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బలాలు, బలహీనతలు.. వంటి పలు అంశాలపై అన్ని కోణాల్లో చర్చించారు. సమావేశానికి హాజరుకాలేకపోయిన మాజీ మంత్రి తలసానితో సైతం కేసీఆర్ ఫోన్‌లో మాట్లాడి ఆయన అభిప్రాయాన్ని కూడా సేకరించారు. సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేతగా, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకుడిగా స్థానం సంపాదించుకున్న మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గోపీనాథ్‌కే టికెట్ ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయించారు. చిత్తశుద్ధి కలిగిన నిస్వార్థ నేతగా మాగంటి గోపీనాథ్ పార్టీకి, ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా వారి కుటుంబానికే అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు.

**సునీతా గోపీనాథ్‌కు అభినందనల వెల్లువ**

జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీతా గోపీనాథ్‌ను

మిగతా 2వ పేజిలో

# మెట్రో ఆస్తులపై రేవంత్ కన్ను..

- ఎయిర్‌పోర్ట్ మెట్రో రద్దు నుంచే.. నానా రకాలుగా కక్ష
- రేవంత్ ప్రతి సీమ్ వెనుక ఒక సామ్ దాగి ఉంటుంది
- మేం సృష్టించిన 20 వేల కోట్ల ఆస్తిని మీ చేతిలో పెడితే,
- మీరు 15 వేల కోట్ల అప్పును ప్రజలపై రుద్దితే ఊరుకోం
- సీఎంకు బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక




**హైదరాబాద్:** హైదరాబాద్ మెట్రో నుంచి ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీ గెంటివేత వెనుక 280 ఎకరాల భారీ భూ కుంభకోణం దాగి ఉన్నదని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఆరోపించారు. మెట్రోకు కేటాయించిన భూములు, మాల్స్‌పై సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన అనుచరుల కన్నుపడిందని, వాటిని కాజేయడానికే ఎల్‌అండ్‌టీ సంస్థను కక్షగట్టి వేధించి తప్పుకొనేలా చేశారని విమర్శించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ బాధ్యతారాహిత్య, అనాలోచిత చర్యలతో రాష్ట్ర ప్రజలపై ఒకరోజే ఏకంగా రూ.15 వేల కోట్ల అప్పుల భారం పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. రేవంత్‌రెడ్డి ఏం చేసినా దాని వెనుక ఒక సీమ్, ఒక సామ్ ఉంటుందని ఆరోపించారు.

**ఈ నిర్ణయంలో పారదర్శకత లేదని, కనీసం క్యాబినెట్**

సబ్ కమిటీ కూడా వేయలేదని, క్యాబినెట్‌లో చర్చించలేదని తెలిపారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. తాము రూ.20 వేల కోట్ల ఆస్తిని సృష్టించి చేతిలో పెడితే సీఎం రేవంత్‌రెడ్డి రూ.15 వేల కోట్ల అప్పును ప్రజలపై రుద్దడాన్ని చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, జీవన్‌రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, పార్టీ నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డితో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఎల్‌అండ్‌టీ సంస్థ నిష్క్రమణ వెనుక ఉన్న కుట్రలు, ప్రభుత్వ వైఫల్యాలను పూసగుచ్చినట్టు వివరించారు. కోచ్‌లు సరిపోనంతగా అభివృద్ధి చేశాం ముఖ్యమంత్రి వ్యక్తిగత కక్ష సాధింపు, అహంకారపూరిత, నియంతృత్వ పోకడల కారణంగానే ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీ హైదరాబాద్ మెట్రో నుంచి అర్ధాంతరంగా వైదొగాల్సి వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. మేడిగడ్డ విషయంలో బీఆర్ఎస్‌ను బద్నాం చేసే అవకాశం ఇవ్వకుండా, తామే ఫ్రీగా మరమ్మతులు చేస్తామని ఎల్‌అండ్‌టీ సంస్థ ముందుకురావడమే రేవంత్‌రెడ్డికి కంటగింపుగా మారిందని, అప్పటి నుంచే ఆ సంస్థపై కక్షగట్టి వేధించి రాష్ట్రం విడిచి వెళ్లిపోయేలా చేశారని మండిపడ్డారు. '2014లో మేము అధికారంలోకి వచ్చే నాటికి మెట్రో పనులు కేవలం 20-25 శాతం మాత్రమే పూర్తయ్యాయి. రాష్ట్ర విభజనతో రైడర్ షిప్ తగ్గుతుందని ఎల్‌అండ్‌టీ సంస్థ ఆందోళన చెందితే స్వయంగా

మిగతా 2వ పేజిలో

# మూసీ ముంచేసింది..



- మూసీ ఉధృతికి హైదరాబాద్ చాదర్‌ఘాట్ సమీపంలో నీట మునిగిన ఇళ్లు
- శుక్రవారం రాత్రి ఒక్కసారిగా పొంగిన నది
- నీట మునిగిన మహాత్మాగాంధీ బస్‌స్టేషన్
- పరీవాహక ప్రాంత కాలనీలన్నీ జలమయం
- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన హైడ్రా, ఎస్‌డీఆర్ఎఫ్
- ఎంజీబీఎస్ నుంచి ప్రయాణికుల తరలింపు

**హైదరాబాద్:** మూసీ నది హైదరాబాద్‌ను శుక్రవారం రాత్రి అతలాకుతలం చేసింది. నదిలో ఒక్కసారిగా వరద ఉధృతి పెరిగిపోవటంతో నదికి ఇరువైపులా ఉన్న కాలనీలు పూర్తిగా నీట మునిగాయి. ఎన్నడూ లేనివిధంగా మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌ను కూడా వరద ముంచెత్తింది. ఒక్కసారిగా వరదనీరు బస్ స్టేషన్‌లోకి చొచ్చుకురావటంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. బస్ స్టేషన్‌లోని ప్రయాణికులను హైడ్రా, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది బయటకు తరలించారు. ముందుజాగ్రతగా మూసీ నదిపై ఉన్న లోలెవల్ వంతెనలన్నీ మూసివేశారు. పురాణాపూల్, చాదర్‌ఘాట్, మూసారంబాగ్ కాజ్‌వేలను మూసివేస్తూ ట్రాఫిక్ పోలీసు చీఫ్ జోయల్ డెవిస్ శుక్రవారం రాత్రి నిర్ణయం తీసుకున్నారు.

ఎంజీబీఎస్ నుంచి ప్రయాణికులను తరలిస్తున్న దృశ్యం

రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మూసీనదికి భారీ వరద పోటెత్తింది. దీంతో శుక్రవారం రాత్రి అధికారులు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ గేట్లను ముందస్తు హెచ్చరిక చేయకుండానే ఎత్తివేశారు. దీంతో దిగువన ఒక్కసారిగా వరద ప్రవాహం పెరిగిపోయింది. వెంటనే స్పందించిన హైడ్రా, ఎస్‌డీఆర్ఎస్ విభాగాలు.. మూసీ వెంట ఉన్న కాలనీల్లోని ప్రజలను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అధికారులు, పోలీసులు మూసీ పరీవాహక ప్రాంతాల్లో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. కాగా, 1908లో కూడా సెప్టెంబర్ 26నే మూసీ నదికి వరదలు వచ్చాయి. అప్పుడు వచ్చిన వరదలకు వేలాది మంది ప్రాణా లు కోల్పోగా, దాదాపు 20వేల ఇళ్లు నేలమట్టమయ్యాయి. దీంతో హైదరాబాద్ నగరాన్ని వరదల నుంచి రక్షించడానికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలను నిర్మించారు. మళ్లీ ఇప్పుడు సెప్టెంబర్26నే మూసీ వరద ముంచెత్తడంతో నాటి సంఘటనలను ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు.

## వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలపై తిరగబడిన వీర నారి చాకలి ఐలమ్మ



**హైదరాబాద్:** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలపై తిరగబడిన వీరనారి చాకలి ఐలమ్మ అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కొనియాడారు. చాకలి ఐలమ్మ జ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలపై తిరగబడిన వీరనారి చాకలి ఐలమ్మ అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కొనియాడారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో వీరనారి ఐలమ్మ చిత్రపటానికి పూల దండ వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపి రఘువీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థిని ఖరారు

ఖరారు చేయడంతో నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. శుక్రవారం మధ్యాహ్నం టికెట్ ఖరారు చేస్తూ ప్రకటన రాగానే పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు యూసుఫ్‌గూడలోని పార్టీ కార్యాలయం వద్ద పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్.. గోపన్న జిందాబాద్.. అని నినాదాలు చేస్తూ మిఠాయిలు పంచుకుని సంబురాల్లో పాల్గొన్నాయి. వెంగళ్‌రావునగర్ కార్పొరేటర్ దేదీప్యరావు, యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్‌తోపాటు వివిధ డివిజన్ల నుంచి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు మాగంటి సునీతా గోపీనాథ్‌కు అభినందనలు తెలియజేశారు.

**గోపీనాథ్ ఆశయాలను కొనసాగిస్తా: సునీత**

దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆశయాలను కొనసాగిస్తూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండాను ఎగురవేస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ తెలిపారు. నిరంతరం ప్రజల్లోనే ఉంటూ, నియోజకవర్గ ప్రజలే కుటుంబంగా భావించిన మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణం తర్వాత తనకు టికెట్ ఇచ్చి అండగా నిలుస్తున్న కేసీఆర్‌కు, కష్టకాలంలో తమకు అండగా నిలుస్తున్న కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని బలంగా నమ్మిన గోపీనాథ్ బీఆర్ఎస్‌లో చేరారని చెప్పారు. ఎన్టీఆర్ తరువాత తనకు అత్యంత అభిమాన నాయకుడు కేసీఆర్ అని గోపీనాథ్ చెప్పేవారని గుర్తుచేసుకున్నారు.

# మెట్రో ఆస్తులపై రేవంత్ కన్ను..

కేసీఆర్ వారికి ధైర్యం చెప్పారు. ప్రజా రవాణా ప్రాముఖ్యత తెలిసిన వ్యక్తిగా, హైదరాబాద్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉన్నదని భరోసా ఇచ్చి పనులను పరుగులు పెట్టించారు. కేవలం మూడేండ్లలోనే 2017 నవంబర్ 29న ప్రధాని మోదీ చేతుల మీదుగా మొదటి దశను ప్రారంభించాం. కరోనా కష్టకాలంలోనూ సంస్థ నష్టాల్లో ఉన్నదని భయపడితే కేసీఆర్ మరోసారి అండగా నిలిచారు. రూ.3,000 కోట్ల వడ్డీలేని రుణం (సాఫ్ట్ లోన్) మంజూరు చేసి, అందులో 900 కోట్లు విడుదల చేసి మెట్రోను కాపాడారు. మా ప్రభుత్వ హయాంలో రోజుకు 5 లక్షల మంది ప్రయాణించే స్థాయికి, పీక్ అవర్స్‌లో కోచ్‌లు సరిపోనంతగా మెట్రోను అభివృద్ధి చేశాం. 69 కిలోమీటర్ల లైన్ పూర్తిచేసి, దేశంలోనే ఢిల్లీ తర్వాత రెండో అతిపెద్ద మెట్రో నెట్‌వర్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాం. కాంగ్రెస్ హయాంలో ఆవాస హోటల్ వరకే ఉన్న మెట్రోలైన్‌ను, లక్షలాది ఐటీ ఉద్యోగులు పనిచేసే మైండ్‌స్పేస్ వరకు పొడిగించి, స్కైవాక్‌లు నిర్మించి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాం' అని కేటీఆర్ వివరించారు.

**400 కి.మీ. మెట్రో విస్తరణకు ప్రణాళికలు**

హైదరాబాద్ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని 400 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు ప్రణాళికలు రచించినట్టు కేటీఆర్ చెప్పారు. 'మేము అధికారం నుంచి దిగిపోయే నాటికే 400 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు ప్రణాళికలు రచించాం. ఓఆర్ఆర్ చుట్టూ 160 కి.మీ., భువనగిరి, సంగారెడ్డి, షాద్‌నగర్, కడ్తాల్ వరకు విస్తరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపాం. అత్యంత కీలకమైన మైండ్ స్పేస్-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోకు టెండర్లు పూర్తిచేసి, కేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన కూడా చేయించాం. భూసేకరణ అవసరం లేకుండా, పిల్లర్లు లేకుండా భూమ్మీదనే నిర్మించేలా దీనిని డిజైన్ చేశాం. కానీ, రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే తీసుకున్న మొదటి అనాలోచిత నిర్ణయం ఎయిర్‌పోర్ట్ మెట్రో రద్దు. నా భూములు ఉన్నాయని, బీఆర్ఎస్ నేతలకు లబ్ధి చేకూరుతుందని పిచ్చిపిచ్చి ఆరోపణలతో ప్రాజెక్టును రద్దుచేసి ఎల్అండ్‌టీపై మొదటి దెబ్బ వేశారు. అప్పటి నుంచే సీఎంకు, ఆ సంస్థకు మధ్య పంచాయితీ మొదలైంది' అని కేటీఆర్ తెలిపారు.

**ఎల్అండ్‌టీ ఎందుకు పోయిందో చెప్పాలి**

పెట్టుబడులకు స్వర్గధామమైన తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక ప్రతిష్ఠాత్మక సంస్థ ఎందుకు పారిపోయిందో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్‌చేశారు.'మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వంపై ఒక రూపాయి భారం పడకుండా తమ సొంత ఖర్చులతో రిపేర్ చేస్తామని ఎల్అండ్‌టీ సంస్థ ముందుకొచ్చింది. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అని బద్నాం చేద్దామనుకున్న రేవంత్‌రెడ్డి ప్రచారానికి ఇది గండికొట్టింది. తమ రాజకీయ లబ్ధికి ఎల్అండ్‌టీ సహకరించలేదనే కోపంతో సీఎం ఆ సంస్థపై పగబట్టారు. అకడి నుంచి ఎయిర్‌పోర్ట్ మెట్రో వరకు ప్రతి విషయంలో ఆ సంస్థను వెంటాడి, వేధించారు. నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో టెండర్ వేసిన ఎల్అండ్‌టీకి క్వాలిఫికేషన్ లేదని చెప్పి, తన అనుచరుడైన బాంబులేటి శ్రీనివాస్‌రెడ్డి సంస్థకు పనులు కట్టబెట్టారు. మేడిగడ్డ కూలిపోయిందని చెప్పకుంటే బ్లాక్ లిస్టులో పెడతా? అని బెదిరించారు. ఈ కక్ష సాధింపు చర్యలు భరించలేకే 2070 వరకు లీజు ఉన్న ఎల్అండ్‌టీ సంస్థ రాష్ట్రం నుంచి వాకౌట్ చేసింది. తెలంగాణ రైజింగ్ అని చెప్పుకొనే సీఎం.. పెట్టుబడులకు స్వర్గధామమైన రాష్ట్రం నుంచి ఒక ప్రతిష్ఠాత్మక సంస్థ ఎందుకు పారిపోయిందో సమాధానం చెప్పాలి' అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**ఇప్పటికే రూ.2.20 లక్షల కోట్ల అప్పు**

కాగ్ లెకల ప్రకారం రాష్ట్రం ఇప్పటికే రూ.2.20 లక్షల కోట్ల అప్పు చేసిందని, దానికి ఈ రూ. 15 వేల కోట్లు అదనమని కేటీఆర్ చెప్పారు. 'తెల్లారిలేస్తే ఖజానా ఖాళీ, అప్పు పుట్టడం లేదని సీఎం మొత్తుకుంటరు. ఐటీడీఏ ఉద్యోగులకు ఏడు నెలలుగా జీతాల్లేవు. ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చే దికులేదు. ఆరు గ్యారెంటీల అమలుకు పైసల్లేవు. ఇలాంటి పరిస్థితుల్లో, ప్రైవేటు సంస్థ మోస్తున్న అప్పుల భారాన్ని ప్రభుత్వం నెత్తికెత్తుకొని రూ.15 వేల కోట్ల అప్పు చేయడం దేనికి? మీ అహంకారపూరిత నిర్ణయాలతో ప్రజలపై ఈ భారాన్ని ఎందుకు మోపారు?' అని కేటీఆర్ నిలదీశారు.

**280 ఎకరాల భూములు అమ్ముకోవడానికే..**

ఎల్అండ్‌టీ సంస్థను బలవంతంగా గెంటివేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉన్నదని కేటీఆర్ ఆరోపించారు. 'ఎల్అండ్‌టీకి కేటాయించిన 280 ఎకరాల విలువైన భూములపై సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన సన్నిహితుల కన్ను పడింది. ఆ భూములను అడ్డగోలుగా అమ్మకోవడానికి లేదా తమ అనుయాయులకు చెందిన సంస్థలకు కట్టబెట్టడానికే ఈ సెచ్ వేశారు. ఇప్పటికే ఉన్న మాల్స్‌ను ఎవరెవరికి రాసిస్తారో త్వరలోనే చూస్తారు. ఇది హైదరాబాద్ ప్రజల మీద వేసిన పెద్ద భారం. ఈ నిర్ణయంతో ఎల్అండ్‌టీ షేర్ విలువ 3 శాతం పెరిగింది. 'చట్ మంగ్నీ.. ఫట్ షాదీ' అన్నట్టు నిర్ణయం తీసుకుంటారా? దీనిపై కేంద్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించాలి. మేం సృష్టించిన రూ. 20 వేల కోట్ల ఆస్తిని మీ చేతిలో పెడితే, మీరు 15 వేల కోట్ల అప్పును ప్రజలపై రుద్దడాన్ని చూస్తూ ఊరుకోబోం. నిపుణులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం' అని కేటీఆర్ వివరించారు.

**కాంగ్రెస్‌కు బైబై ఎలక్షన్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుస్తామని, ఇవి కాంగ్రెస్ పార్టీకి బైబై చెప్పే ఎన్నికలు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఏదో అడ్డిమారు గుడ్డిదెబ్బలా హైదరాబాద్‌లో ఒక్క బీజేపీ ఎమ్మెల్యే గెలిచారని, వచ్చే ఎన్నికల్లో తాము క్లీన్‌స్వీప్ చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన నచ్చకనే స్వచ్ఛందంగా వచ్చి చాలా మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు.

**మరో బ్లాక్‌మెయిల్ గురించి త్వరలో చెప్తా**

తనను అరెస్టు చేస్తారని కాంగ్రెస్ నేతలు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. 'నేను పదేండ్లు మంత్రిగా చేశాను. నీపై సీబీఐ కేసు, నీపైనా (రేవంత్‌రెడ్డి) సీబీఐ కేసు ఉన్నది. లై డిటెక్టర్ టెస్టుకు కూడా సిద్ధమని చెప్పాను. నా నిజాయితీకి భయం లేదు. అరెస్టు చేసుకుంటే చేసుకోమనండి. రేవంత్‌రెడ్డికి పైశాచిక ఆనందం కలిగితే కలగనీయండి. కానీ, ప్రజల పక్షాన వృద్ధులకు రూ. 4,000 పెన్షన్, ఆడబిడ్డలకు రూ. 2,500, విద్యార్థినులకు సూటీలు ఎప్పుడిస్తావని అడుగుతూనే ఉంటాం. మరో కార్పొరేట్ సంస్థను ఎలా బ్లాక్‌మెయిల్ చేస్తున్నారో నాలుగైదు రోజుల్లో ఆధారాలతో సహా బయటపెడతా' అని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పాలనలో హైడ్రా అనే భూతంతో రియల్ ఎస్టేట్‌ను దెబ్బతీశారని కేటీఆర్ విమర్శించారు. పెద్దల ఇండ్ల జోలికి వెళ్లని హైడ్రా పేదల ఇండ్లపై మాత్రం తన ప్రతాపం చూపిస్తుందని విమర్శించారు. పెద్దలకు చుట్టం.. పేదలకు భూతంలా హైడ్రా మారిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# నేడే స్థానిక షెడ్యూల్!

ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డితో పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, పీఆర్ఆర్‌డీ డైరెక్టర్ జి.సృజన సమావేశమయ్యారు. శాఖా పరంగా స్థానిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లూ చేసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు.

**డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌లతో ఎస్ఈసీ సమావేశం**

మరోవైపు ఎస్ఈసీ కార్యాలయంలో డీజీపీ జితేందర్‌తో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. అంతా సవ్యంగానే ఉందని, ఎన్నికల బందోబస్తు, ఇతర అవసరాలకు ప్రస్తుతం తమ వద్ద అందుబాటులో ఉన్న పోలీస్ ఫోర్స్ సరిపోతుందని, అదనపు బలగాలు అవసరం లేదని డీజీపీ చెప్పినట్టు సమాచారం. గతంలో మూడు దశల్లో వేర్వేరుగా గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించారంటూ..ఈసారి ఎన్ని విడతల్లో నిర్వహిస్తే మంచిదని కమిషనర్ ఆరా తీసినట్టు తెలిసింది. రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డితోనూ విడిగా భేటీ అయిన కమిషనర్..పలు అంశాలపై సమాచారాన్ని అడిగి తెలుసుకున్నట్టు తెలిసింది. శివధర్‌రెడ్డి కొత్త డీజీపీగా బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో ఆయనతోనూ ఎస్ఈసీ సమావేశమైనట్టు తెలిసింది.

**తొలుత విద్య, ఉపాధి రంగాలకు సంబంధించి జీవో**

ముందుగా విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై బీసీ సంక్షేమ శాఖ ఒక నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం జీఏడీ ద్వారా ఓ జీవో విడుదల చేయగా, దీని ఆధారంగా వెంటనే పీఆర్ శాఖ ద్వారా స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయంగా 42% రిజర్వే షన్లు కల్పిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఇందుకు అనుగుణంగా ఏజిల్లాకు ఆ జిల్లాలో కలెక్టర్లు గెజిట్‌లు విడుదల చేస్తే స్థానిక ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం కానుంది.

**ఏయే స్థానాలకు ఎన్నికలు**

హైదరాబాద్, మేడ్చల్ అర్బన్ జిల్లాలు మినహా 31 జిల్లా ప్రజా పరిషత్ (జెడ్పీపీలు)లకు.. 565 జెడ్పీటీసీ స్థానాలకు (ములుగు జిల్లా మంగపేట మండలం జెడ్పీటీసీ స్థానంపై కోర్టు కేసు కారణంగా స్టే) 565 మండల ప్రజా పరిషత్‌లకు (మంగపేట మండలంపై కోర్టు కేసు కారణంగా ఎంపీపీ, దాని పరిధిలోని ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికపై స్టే) ఎంపీటీసీ స్థానాలు 5,763 , గ్రామపంచాయతీలు 12,760 ,వార్డుల సంఖ్య 1,12,534 తెలంగాణ ఏర్పాటయ్యాక మొదటిసారిగా 2019లో పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరిగాయి. అప్పుడు ఎంపీపీ, గ్రామపంచాయతీలు 12,848గా ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే ఇప్పుడు ఒక జెడ్పీ, 5 జెడ్పీటీసీ, 5 ఎంపీపీలు, 54 ఎంపీటీసీ స్థానాలు, 185 గ్రామపంచాయతీలు తగ్గాయి. మేడ్చల్-మల్కాజిగిరిలోని మెజారిటీ గ్రామపంచాయతీలు మున్సిపాలిటీల్లో విలీనం కావడంతో గ్రామీణ జిల్లా ఉనికి లేకుండా పోయింది.

# ఔషధాలపై 100% సుంకం

**హైదరాబాద్:** భారతీయ ఉత్పత్తులపై అదనంగా ఇప్పటికే 50 శాతం సుంకాలు విధించిన అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ తన సుంకాల డోస్ ను పెంచారు. ఆరోగ్యరంగానికి కీలకమైన ఫార్మస్యూటికల్స్ పై ఏకంగా 100 శా తం , కిచెన్ కేబినెట్‌లు, బాత్ రూమ్ సామగ్రిపై 50 శాతం, సోఫాలు, కుర్చీల వంటి పరికరాలపై 30శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధిస్తామని ప్రెసిడెంట్ ట్రంప్ ప్రకటించారు. అక్టోబర్ 1 నుం చి ఈ అదనపు బాదుడు అమలులోకి వస్తుంది. గురువారం ట్రంప్ సోషల్ మీడియా వేదికలో చేసిన పోస్ట్ ల ప్రకారం ట్రంప్ ఆగస్టులో ప్రారంభించిన వాణిజ్య, ది గుమతి పన్నులతో సంతృప్తి చెందలేదని స్పష్టమైంది. అ మెరికాలో ఆయా ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించ డం ద్వారా ప్రభుత్వ బడ్జెట్ లోటును తగ్గించడానికి ఈ అదనపు సుంకాల ద్వారా వచ్చే మొత్తం తోడ్పడుతుందని ట్రంప్ భావిస్తున్నట్లు త్వరలో ట్రంప్-మోడీ భేటీ! వ్యక్తమైంది. అమెరికాలో ఔషధాల తయారీ ప్లాంట్లను నిర్మిస్తున్న కంపెనీలకు ఫార్మస్యూటికల్స్ సుంకాలు వర్తించవని, అలాగే నిర్మాణాలలో ఉన్న కంపెనీలు, ప్రారంభోత్సవానికి సిద్ధమైన కంపెనీలకు వర్తించబోవని ట్రంప్ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. అమెరికాలో



ఇప్పటికే కర్మాగారాలు ఉన్న కంపెనీలకు ఈ సుంకాలు వర్తిస్తాయా లేదా అన్నది స్పష్టం కాలేదు. 2024లో అమెరికా దాదాపు 233 బిలియ న్ల ఔషధాలు, ఔషధ ఉత్పత్తులను దిగుమతి చేసుకున్నట్లు సె న్సస్ బ్యూరో తెలిపింది. కొన్ని ఔషధాల ధరలు రెట్టింపు అయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ ఖర్చులు, మెడికేర్, మెడికైడ్ ఖర్చులు కూడా పెరిగే అవకాశం ఉంది. ఔషధాల ధరలు తక్షణం పెరుగుదల, ఇప్పటికే దెబ్బతిన్న బీమా కంపెనీలు, ఆసుపత్రుల కొరత కారణంగా రో గులు అత్యవసర మందులను మాని వేసే ప్రమాదం ఉందని, అందువల్ల సుంకాల పెంపు అమెరికన్ల ఆరోగ్యానికి హాని కలిగించవచ్చునని కెనడియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ వైస్ ప్రెసిడెంట్ పాస్కల్ చాన్ తన స్పందనలో తెలిపారు. అమెరికాలో ఇళ్ల కొరత, మార్టిగేజ్ వడ్డి రేట్ల పెరుగుతల కారణంగా కొత్తగా ఇల్లుకొనాలనుకునే చాలా మందికి కిచెన్ క్యాబినెట్ పై కొత్త సుంకాలు అధిక భారం కావచ్చు. ఇప్పటికే ఇంటి సగటుధర 4,32,600 డాలర్ల మేరకు ఉంది. రైలు బోల్తా... ఏడుగురు బౌద్ధ సన్యాసుల మృతి విదేశాలనుంచి దిగుమతి అవుతున్న భారీ ట్రక్కులు, విడిభాగాలు దేశీయ ఉత్పత్తిదారులను దారుణంగా దెబ్బతీస్తున్నాయని, వారిని రక్షించేందుకే ఆ ట్రక్కులపై 25 శాతం సుంకం పెంచినట్లు ట్రంప్ సూచనప్రాయంగా తెలిపారు. దేశవాళీ ఫ్యాక్టరీలలో కంపెనీలు ఎక్కువ పెట్టుబడులు పెట్టేందుకు అదనపు సుంకాలు కీలకమని ట్రంప్ చాలా కాలంగా వాదిస్తున్నారు.దిగుమతి దారులు పన్నుల ఖర్చులో అధిక భాగాన్ని ధరలు పెంచడం ద్వారా వినియోగదారులు, వ్యాపారులపై మోపుతారనే భయాలని కొట్టివేశారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం అమెరికా ఆర్థికవ్యవస్థకు సవాల్ కాదని ట్రంప్ పేర్కొంటున్నారు.

# దేశ 'ఏరోస్పేస్ రాజధాని'గా తెలంగాణ



**హైదరాబాద్:** తెలంగాణను దేశ 'ఏరోస్పేస్ రాజధాని'గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. లి రూ. 28,000 కోట్లకు పైగా రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతులు రాష్ట్రంలో ఏరోస్పేస్ ఎకోసిస్టమ్ బలోపేతంపై మేధోమథనం ఏరోస్పేస్ రంగంలో స్కిల్ వర్కర్స్ కొరత తీవ్రంగా ఉంది పారిశ్రామికవేత్తలు, నిపుణుల సలహాలు, సూచనల స్వీకరణ ఏరోస్పేస్ ఎంఎస్ఎంఈ పార్క్ పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ లి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలంగాణను దేశ 'ఏరోస్పేస్ రాజధాని'గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఫిక్కీ తెలంగాణ ఏరోస్పేస్, డిఫెన్స్ కమిటీ సహకారంతో శుక్రవారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్రంలోని ప్రముఖ ఏరోస్పేస్ పారిశ్రామికవేత్తలు, నిపుణులతో ఆయన మేధోమథనం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏరోస్పేస్ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తరఫున తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్తు ప్రణాళికలపై సలహాలు, సూచనలు స్వీకరించారు. రాష్ట్రంలో ఏరోస్పేస్ ఎకోసిస్టం బలోపేతానికి 60 ఏళ్ల కిందటే బలమైన అడుగులు పడ్డాయి. ఇప్పుడా ఫలితాలు మన కళ్ల ముందు కనిపిస్తున్నాయన్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే 30కి పైగా ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ ఓఈఎంఎస్ లు, వేయికి పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయని వివరించారు. డీఆర్డీవో, హాల్, జీఎంఆర్, టాటా, అదానీ ఎల్బిట్, సాఫ్రాన్, బోయింగ్-టీఏఎస్ఎల్ జేవీ వంటి దిగ్గజ సంస్థల కార్యకలాపాలకు కేంద్రంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ రూ. 28,000 కోట్లకు పైగా ఉందని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. మునిగిన శివాలయం... మూసీలో చిక్కుకున్న పూజారి కుటుంబం అంతర్జాతీయ స్థాయిలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుంటూనే దేశ ఏరోస్పేస్ రాజధానిగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఈ ప్రక్రియలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తున్నామని వివరించారు. ఆదిభట్ల ఏరోస్పేస్ సెజ్ తరహాలోనే అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్రంలో ఫేజ్ -2 ఏరోస్పేస్, డిఫెన్స్ క్లస్టర్ విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం ప్రత్యేక ఏరోస్పేస్ ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయబోతున్నామని, హైదరాబాద్ ను గ్రీన్ ఏవియేషన్ హబ్ గా తీర్చి దిద్దేలా డ్రోన్ టెక్నాలజీ, గ్రీన్ ఏవియేషన్ ఫ్యూయల్స్ రంగాలకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. %శూశ్రీంశీ =ఘుం% - ప్రయాణికులు ఎంజిబిఎస్ బస్టాండుకు రావొద్దు: సజ్జనార్ పారిశ్రామికాభివృద్ధి, అనుమతుల్లో జాప్యం తలెత్తకుండా అధికారులు, పారిశ్రామికవేత్తలు, నిపుణులతో కూడిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను త్వరలో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఏరోస్పేస్ రంగంలో స్కిల్ వర్కర్స్ కొరత తీవ్రంగా ఉందని, ఈ సమస్యను అధిగమించేందుకు రాష్ట్రంలోని ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను దత్తత తీసుకోవాలని ఇక్కడికొచ్చిన పారిశ్రామికవేత్తలను కోరుతున్నానని అన్నారు. మీ సహకారంతో తెలంగాణ యువతను డిజైన్, ఏవియానిక్స్, కాంపోజిట్స్, డిజిటల్ ట్విన్ టెక్నాలజీ తదితర అధునాతన రంగాల్లో అత్యుత్తమ మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, హెచ్ సీ రోబోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ డా.రాధాకృష్ణ, ఫిక్కీ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ హెడ్ రాజీవ్ జూలకంటి, కో -ఛైర్మన్ జయదేవ్ మీలా, దిగ్గజ ఏరోస్పేస్ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అరబిందోను కాల్చేస్తా..



**మహబూబ్ నగర్:** రైతుల వ్యవసాయ పంటకు నష్టం కలిగించే పరిశ్రమను కాల్చి పారేస్తానంటూ జడ్చర్ల ఎంఎల్ఏ అనిరుధ్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. ఈ మేరకు శు క్రవారం వీడియో విడుదల చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జడ్చ ర్ల పోలేపల్లి సెజ్‌లో ఉన్న అరబిందో పరిశ్రమ నుండి గత కొంతకాలంగా రైతుల పొలాల్లోకి వ్యర్థపు రసాయన నీళ్లు వస్తున్నాయి. దీంతో ప్ర జలతో పాటు అక్కడి పంట పొలాలు, పశువు లు కూడా అనారోగ్యాలకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు ఎంఎల్ఏకి ఫిర్యాదు చే శారు. దీంతో ఆయన అరబిందో ఫ్యాక్టరీపై కా లుష్య నియంత్రణ మండలి చర్యలు తీసుకోవాలని పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్య క్తం చేస్తూ ఓ వీడియో విడుదల చేశారు. వచ్చే ఆదివారం ఉదయం 11 గంటల లోగా కాలు ష్య నియంత్రణ మండలి చర్యలు తీసుకోకపోతే ఆ పరిశ్రమను కాల్చి పారేస్తానంటూ హెచ్చరించారు. దీంతో ఆ వీడియో వైరల్ అయింది.

# వచ్చే నెలాఖరులోగా డిసిసిలు

**హైదరాబాద్:** వచ్చే నెలాఖరులోగా జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుల ప్రక్రియ పూర్తి చేయాలని ప్రదేశ్ కాంగ్రెస్ క మిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ కసరత్తు ముమ్మరం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో సమావేశమై రాష్ట్ర రాజకీయాలు, ప్రభు త్వం చేపడుతున్న, చేపట్టిన వివిధ సంక్షేమ, అ భివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న వారికే డిసిసిల్లో స్థానం కల్పించాలని ఈ సందర్భంగా ఖర్గే పిసిసి అధ్యక్షునికి సూచించినట్లు సమాచారం. వచ్చే నెల నాలుగవ తేదీ నుంచి ఏఐసిసి పరిశీలకులు అన్ని జిల్లాల్లో పర్యటించేలా చర్యలు తీసుకున్నట్లు ఖర్గే ఆయనకు వివరించారు,. ప క్షం రోజుల పాటు వారు జిల్లాల్లో పర్యటించి ప్రతి జిల్లాకు ఆరుగురి పేర్లతో ప్రతిపాదనలు స మర్పిస్తారని ఖర్గే ఆయనకు చెప్పారు. అందులో నుంచి సమర్థుడైన నేతను జిల్లా పార్టీ అధ్యక్షుని గా నియమించవచ్చున్నారు. క్షేత్రస్థాయిలో ప్రతిపక్షాలను ధీటు గా ఎదుర్కొ గల నేతను అధ్యక్షునిగా నియమించాలని ఆయన సూచించిన ట్లు సమాచారం. సంస్థాగత పునర్ నిర్మాణం పగడ్బందిగా చేయాలని ఖర్గే ఆయనకు సూచించారు. ఇదిలాఉండగా రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సం క్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి మహేష్ కుమార్ గౌడ్ వివరించారు.





# తెలంగాణ మహిళల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక..

# తీరొక్క పూలతో బతుకమ్మ పండుగ సంబరాలు

### రాష్ట్ర మున్నూరు కాపు సంఘం మహిళా అధ్యక్షురాలు బండి పద్మ



హైదరాబాద్ : సెప్టెంబర్ 26( వాయిస్ టుడే): రాష్ట్ర మున్నూరు కాపు సంఘం మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు బండి పద్మ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఐదవ రోజు బతుకమ్మ పండుగ సంబరాలు రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిఎంఎ కన్వీనర్ సంఘాని రజినీకాంత్, పటేల్ యూత్ ఫోర్స్ ఫౌండర్, వాయిస్ టుడే ఎండి కొత్త లక్ష్మణ్ పటేల్, కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం జయశ్రీ, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు బండి పద్మ మాట్లాడుతూ తెలంగాణ మహిళల సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుందని ఆమె అన్నారు. తెలంగాణ మహిళల ఆత్మీయత, ఆధ్యాత్మికత, సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని ఆమె అన్నారు. ప్రకృతిని దైవంగా పూజించి పండుగగా బతుకమ్మ పండుగ అని ఆమె కొనియాడారు. ఇలాంటి పండుగలను నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలుప వచ్చున్నారు. భావి తరాలకు చెందిన పిల్లలకు సంస్కృతి , సాంప్రదాయాలతో పాటు విలువలను కూడా తెలపడం ముఖ్యమన్నారు. మహిళా ఉద్యోగులు కలిసి బతుకమ్మ ఆడి,పాటలు పాడి బతుకమ్మ పండుగ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి పద్మ బతుకమ్మ పాటలు పాడి సబికులను ఆకట్టుకున్నారు. ఒక్కేసి పువ్వేసి వేసి చందమామ.. ఒక్క జాములాయ.. సందమామ.. రెండేసి పువ్వులేసి చందమామ .. రెండు జాముల లాయ.. సందమామ.. అంటూ పాటలు పాడుతూ బతుకమ్మ సంబరాలకు విచ్చేసిన మహిళలను, ఆహుతులను పెద్ద ఎత్తున ఆమె ఆకట్టుకున్నారు. అనంతరం జిఎంఎ కన్వీనర్ రజినీకాంత్ సంఘాని మాట్లాడుతూ బతుకమ్మ వేడుకల సందర్భంగా బండి పద్మ ఆహ్వానం మేరకు రవీంద్ర భారతి లో జరుపుతున్న బతుకమ్మ వేడుకలకు అమెరికా వాషింగ్టన్ డీసీ నుండి రావడం చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఆడపడుచులు అందరు అన్ని రకాల పూలను ఒక దగ్గర చేర్చి పూలను పూజించడం తెలంగాణ సంప్రదాయం అని బతుకమ్మ వేడుకలు తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చాయని సంతోషం వ్యక్తం చేసారు. ఇలాంటి పండుగను రాష్ట్రం లోనే కాకుండా దేశం లో ప్రపంచంలో పూల బతుకమ్మ పండుగను జరపాలని తెలంగాణ ప్రజలకు ఆడపడుచు లకు బతుకమ్మ పండగ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

**తదనంతరం మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత మాట్లాడుతూ** ప్రపంచం లోనే మహిళలు పూలను పూజించడం బతుకమ్మ పండగ అని తన చిన్ననాటి నుండి తోటి మహిళలందరు ఒక దగ్గరకు చేరి పూలను సేకరించి ఒక దగ్గరకు పేర్చి దసరా ముందు వచ్చే అమావాస్య రోజు నుండి నవరాత్రులు సద్దుల బతుకమ్మ జరుపుకుంటామని తెలిపారు.

**కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ..** తెలంగాణ ఆడపడుచులందరికి బతుకమ్మ దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ బతుకమ్మ పండగ తెలంగాణ లో తరతరాల నుండి జరుపుతున్న సంప్రదాయ పండగ రాబోయే భావితరాలు కూడా అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఇలాంటి మహిళల సాంస్కృతిక కార్యక్రమాలకు పటేల్ యూత్ ఫోర్స్ పూర్తి సహకారం ఉంటుందని యూత్ ఫోర్స్ ఫౌండర్ వాయిస్ టుడే ఎండి కొత్త లక్ష్మణ్ పటేల్ తెలిపారు.

**ఎం జయశ్రీ మాట్లాడుతూ..** తెలంగాణ మహిళా మణులందరికి బతుకమ్మ దసరా పండగ శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తర్వాత ప్రభుత్వం ఈ బతుకమ్మ పండుగ ను రాష్ట్ర పండుగగా గుర్తించడం ఆనందకరం, కుటుంబ విలువలను పెంపోందించే పండగ అని ప్రకృతిని పూలను పూజించడం తెలంగాణ సంప్రదాయం అని ప్రతీ కుటుంబం బతుకమ్మ దగ్గరికి వచ్చి ఒకె దగ్గర జరిపే పండగ అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అన్నారు. అదేవిధంగా చందు జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి పద్మ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో బతుకమ్మ వేడుకలు వచ్చిన మహిళలకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రము లో పక్క రాష్ట్రాల్లో మున్నూరుకాపులు వ్యవసాయ అందరిత కుటుంబాలని కాపులు, మున్నూరుకాపు లు దేశం లోనే వ్యవసాయానికి పట్టుకొమ్మగా నిలుస్తున్నారని భారత దేశం లో అన్నదాతలుగా ఉంటూ వ్యవసాయ ఆదారిత గ్రామాలలో పాలకులుగా కొనసాగుతున్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రము లో ఆనాటి నుండి బతుకమ్మ పూలతో పేర్చి ఆరాధిస్తు వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారని అన్నారు.రాష్ట్ర మహిళలకు కాపు జేఏసీ, కాపు జాగృతి తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు ఆకుల సంధ్య, మన్నెం అరుణ, శ్రీలత మరియు మున్నూరు కాపు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బతుకమ్మ ఆటపాటలతో రవీంద్ర భారతి ప్రాంగణం సందడిగా మారింది.





## అభివృద్ధిలో నూతన సంక్షేమ సంఘాలు కీలకంగా వ్యవహరించాలి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బులాపూర్ సెప్టెంబర్26(వాయిస్ టుడే): పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి 2 బిహెచ్కె సముదాయం 8వ బ్లాక్ నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం 8వ బ్లాక్ నూతన కమిటీ కార్యవర్గ సభ్యులకు నా అభినందనలు. డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో సమస్యల పరిష్కారంలో ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు సంక్షేమ సంఘం సభ్యులు వారధిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదవ బ్లాక్ నూతన చైర్మన్ సౌమ్య, వైస్ చైర్మన్ దమయంతి, ప్రధాన కార్యదర్శి తస్లీమ్ బేగం, కోశాధికారి ప్రమీల, సభ్యులు అమ్మిలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శరన్నవరాత్రుల ఉత్సవాలు

**శ్రీ రామ కళ్యాణ కామేశ్వరి దేవాలయంలో మహాలక్ష్మి దేవిగా దర్శనం.**

**ఆశీర్వచనాలు పొందిన తోటకూర వజ్రేష్ యాదవ్,**
**మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి.**



ఘట్కేసర్ , వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 26 : మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎన్. ఎఫ్.సి, నగర్ లోని శ్రీ రామ కళ్యాణ కామేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారు భక్తులకు మహాలక్ష్మి దేవిగా దర్శనమిచ్చారు. మహాలక్ష్మి అమ్మవారిని మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వచనాలు పొందారు. ఆలయ నిర్వాహకులు వజ్రేష్ యాదవ్, సుధీర్ రెడ్డిని శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొక్క ప్రభాకర్ రెడ్డి. ప్రధాన అర్చకులు శివకుమార్ శర్మ.మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్,కందుల కుమార్, కవాడి మాధవరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధు తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధులకు సంరక్షణతో పాటు గౌరవం ప్రధాన లక్ష్యం

**జీ. సుధీర్ బాబు (IPS) మార్గదర్శకత్వంలో గోల్డెన్ కేర్ కార్యక్రమం.**

**గోల్డెన్ కేర్ ద్వారా ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటాం.**

**వృద్ధులకు పండ్లు మరియు కిట్స్ పంపిణీ చేసిన మేడిపల్లి సీఐ.ఆర్. గోవింద రెడ్డి.**

మేడిపల్లి, (వాయిస్ టుడే న్యూస్) సెప్టెంబర్ 26 : రాచకొండ పోలీస్ కమిషనరేట్ సీనియర్ సిటిజన్స్ కోసం గోల్డెన్ కేర్ – సువర్ణ సంరక్షణ, వృద్ధులే మన వేర్లు మన కోసం శ్రమించిన వారికి మన సంరక్షణ" అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా రాచకొండ కమిషనరేట్ పరిధిలోని వృద్ధ పౌరులకు సంరక్షణ – రక్షణ మరియు గౌరవం అందించడమే ప్రధాన లక్ష్యం. కమిషనర్, జి. సుధీర్ బాబు, IPS, మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం వృద్ధుల కోసం నియమిత పర్యటనలు, నైతిక సహకారం, సైబర్ భద్రతపై అవగాహన, వైద్య మరియు అత్యవసర సహాయం కోసం ఆసుపత్రులతో అనుబంధాలు, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మార్గదర్శనం (వైద్య సహాయం, ఆరోగ్య బీమా) అందించనుంది.అంతేకాక, రాచకొండ పోలీసులు వృద్ధులకు ఆర్థిక మోసాల నివేదనలో సహాయం, శారీరక లేదా మానసిక వేధింపుల కేసుల దర్యాప్తు మరియు జోక్యం, నిర్లక్ష్యం మరియు విడిచిపెట్టే సంఘటనల పరిష్కారం, తప్పిపోయిన వ్యక్తుల సమాచారం, కోల్పోయిన వస్తువులు ,వీటిలో BNSS సెక్షన్ 144 వృద్ధులను పోషించకుండా నిర్లక్ష్యం చేసినవారిపై చర్యలు తీసుకునే విధంగా ఉంటుంది. అలాగే, మెయింటెనెన్స్ యాక్ట్ (సెక్షన్లు 4 & 5) వృద్ధులు తమ పిల్లల నుండి ఆర్థిక సహాయం పొందేలా అవకాశం కల్పిస్తుంది.కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి పోలీసులు "మన వృద్ధులు సమాజానికి నిజమైన మూలస్తంభాలు మరియు జ్ఞాననిధులు. మరియు వారు మన సంస్కృతికి ప్రతిబింబాలు అని గోల్డెన్ కేర్ ద్వారా మేము మేడిపల్లి పోలీసులు ఎల్లప్పుడూ మీ కుటుంబ సభ్యుల్లా ఉంటాము అని పేర్కొన్నారు. పర్వతాపూర్ డబల్ బెడ్ రూమ్ ప్రాంతంలో మరియు దేవేందర్ నగర్ బోడుప్పల్ ప్రాంతంలో సీనియర్ సిటిజన్స్ (వృద్ధులకు) మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి, పండ్లు మరియు కిట్స్ పంపిణీ చేశారు.వృద్ధులు సహాయం కోసం సీనియర్ సిటిజన్ హెల్ప్‌లైన్ – 14567 లేదా రాచకొండ వాట్సాప్ నంబర్ – 8712662111ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లు పెంపు హర్షనీయం

**బడుగుల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాద్యం.**

**మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్.**



మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 26 : తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల జనాభా దామాషా ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు పెంచడం పట్ల కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీసీ జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు లేకుండా చేశారని తాము అధికారంలోకి వస్తే బీసీ కుల గణనతో పాటు బీసీ రిజర్వేషన్లు పెంచుతామని నాడు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కామారెడ్డి డిక్లరేషన్ లో తెలిపారని అలా ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన వెంటనే నేడు బీసీ కుక గణనతో చేయాడంతో పాటు బీసీలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ జీవో తీసుకురావడం బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉన్న చిత్తశుద్ధిని అర్దం చేసుకోవాలని అన్నారు.ఇప్పటికైన ఈ అంశంపై ప్రతిపక్షాలు రాద్దాంతం చేయకుండా ఉండి బీసీ రిజర్వేషన్ల పెంపు నిర్ణయాన్ని స్వాగతించి మద్దతు ఇవ్వాలని అన్నారు.



## నిత్య అన్నదాన కార్యక్రమం

### శ్రీ బంగారు మైసమ్మ యూత్ అసోసియేషన్ బోడుప్పల్

మేడిపల్లి, (వాయిస్ టుడే న్యూస్) సెప్టెంబర్ 26 : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బంగారు మైసమ్మ ఆలయం దగ్గర శ్రీ బంగారు మైసమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా దేవీ నవరాత్రులు, దుర్గామాత అమ్మవారిని నెలకొల్పి భక్తులకు పూజలు అందిస్తూ నిత్య అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమానికి వందలాది మంది భక్తులు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటూ అన్నదాన, ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న యూత్ అసోసియేషన్ కి ఇక్కడికి విచ్చేసిన భక్తులు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, మునికొండ సురేష్, కంచర్ల వెంకటేష్, రాపోలు రాకేష్, దేవుని శ్రీపాల్, రాపోలు పవన్, వికాస్, జనగే సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 27 సెప్టెంబరు 2025

# శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న మందుముల పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా కాప్రా శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయంలో శ్రీ దేవీ శరన్నవరాత్రులలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పరమేశ్వర్ రెడ్డిగారు మాట్లాడుతూ- కాప్రాలో పురాతన చారిత్రక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం నిర్వహింబడుతున్న శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాలక్ష్మీ దేవీ అలంకరణలో అమ్మవారిని దర్శించికుని సహస్ర దీపోత్సవ పూజ లో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ అమ్మవారిని రోజుకొకరూపంలో అలంకరిస్తూ కొలుస్తారని. మన తెలంగాణ ప్రాంతంలో దసరా పండగ పెద్ద సంబురంగా జరుపుకుంటారన్నారు. ఉప్పల్ నియోజకవర్గం ప్రజల క్షేమం కోరుతూ అమ్మవారిని ప్రార్ధించానన్నారు. అందరికి ముందుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,ఆలయ ఈఓ కృష్ణమాచార్యులు,

మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్,కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగ శేషు, ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ జిల్లా ఏఎంసి డైరెక్టర్ పూర్ణ యాదవ్, జిల్లా ఏఎంసి మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, కాప్రా - ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ల కాంగ్రెస్ నాయకులు తన్నీరు శ్రీహరి, సంతోష్ చారి,సోమ్ నాథ్, కె రాజు, మూర్తుజా, అహ్మద్, భూపాల్ రెడ్డి, అజీజ్, నర్సింహా, కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ప్రశాంత్ గౌడ్, సభ్యులు ఇమ్రాన్ తదితరులు, శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పొట్టు బాబురావు, పడమటి మల్లారెడ్డి, ఓర్ల శ్రీధర్ రెడ్డి, పబ్బతి నరేందర్ గౌడ్, ఉప్పల వినోద్ కుమార్,శ్గడ్డి సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



## వెస్ట్ భీంరెడ్డి నగర్ లో ఘనంగా శరన్నవరాత్రులు

### ప్రత్యేక పూజలో పాల్గొన్న - మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి

బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 26 : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలో వెస్ట్ భీమ్ రెడ్డి నగర్ కాలనీ, హనుమాన్ టెంపుల్ లో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ శ్రీ సింగిరెడ్డి పద్మా రెడ్డి, ఈ సందర్భంగా పద్మా రెడ్డి మాట్లాడుతూ, ఈ పూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని ప్రజలందరికీ ముందుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం జరిగిన అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రవి ప్రసాద్, శివశంకర్, మరియు మహిళా మండల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## స్టాటర్స్ అడ్డాను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 26(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ పరిధిలోని సూరారం మెయిన్ రోడ్డు నందు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి బాల్ రెడ్డి మేనల్లుడు మహేందర్ రెడ్డి ఏర్పాటు చేసుకున్న స్టార్టర్స్ అడ్డ కేఫ్ ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ ప్రజలకు నాణ్యతమైన ఆహారాన్ని ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని, అలాగే కేఫే ను విజయవంతంగా నడిపించి మంచి లాభాలు పొందాలని కోరుకుంటున్నాను అని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, 129 డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసీగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి, హరి కిరణ్ పటేల్ పాల్గొన్నారు.



## భగ్యరాధి డిగ్రీ కాలేజీలో ఘనంగా బతుకమ్మ

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 26(వాయిస్ టుడే): భగ్యరాధి డిగ్రీ కాలేజీలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మను అందంగా అలంకరించి, బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ పండుగ ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రాంగణం బతుకమ్మలతో, పూల సువాసనలతో కళకళలాడింది. కార్యక్రమానికి ప్రధానాధ్యక్షులుగా కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ నవీన్ రాజ్ డైరెక్టర్ శ్రీ నల్ల జై శంకర్ గౌడ్ పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. అలాగే బోధనా మరియు బోధనేతర సిబ్బంది అందరూ ఈ వేడుకలో భాగమై, తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రిన్సిపాల్ శ్రీ నవీన్ రాజ్ "బతుకమ్మ పండుగ మన తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించే పండుగ. ఇలాంటి సంప్రదాయ వేడుకలు విద్యార్థులలో సాంస్కృతిక అవగాహన పెంపొందించడంతో పాటు, ఐక్యతను పెంచుతాయి" అని అన్నారు. డైరెక్టర్ శ్రీ నల్ల జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ %-% "విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా, సంప్రదాయాలు, సంస్కృతి పట్ల ఆసక్తి చూపడం ఎంతో ఆనందకరం. ఈ తరహా కార్యక్రమాలు మన సంస్కృతిని తరతరాలకు అందిస్తాయి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాలతో కాలేజీ ప్రాంగణాన్ని సందడిగా మార్చారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ముఖ్యతిథిగా ఆహ్వానించిన నియోజకవర్గం ప్రజలు



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 26(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి తన నివాసం వద్ద గాజులరామారం,షాపూర్ నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు బతుకమ్మ ఉత్సవాలకు ముఖ్యతిథిగా ఆహ్వానించారు.. అలాగే వీనస్ ఎంక్లేవ్ కాలనీ వాసులు దసరా ఉత్సవాలకు ముఖ్యతిథిగా పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే కోరడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ గుప్తా, శేఖర్, వల్లపు వేణు, సురేష్, శేఖర్, తాటి చంద్రకాంత్, హర్ష గుప్తా, లక్ష్మణ్, ఆనంద మారుతి, ప్రియాంక, శిల్ప, నియోజకవర్గం ప్రజలు, స్థానికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..



## కేటీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన మాగంటి సునీత గోపీనాథ్

జూబ్లీహిల్స్, 26 సెప్టెంబర్( వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి శ్రీమతి మాగంటి సునీత గోపినాథ్ పేరును బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణ భవన్ లో కేటీఆర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన శ్రీమతి లిమాగంటి సునీత గోపినాథ్ మరియు వారి కుమార్తెలు మాగంటి అక్షర, దిషిర, కుమారుడు వాత్సల్య పాల్గొన్నారు.



## ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తి దాయకం : అనిల్ కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 26 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర సాయుధ పోరాటంలో భూమి కోసం చేసిన పోరాట ఉద్యమకారిణి, నేటి తరం యువతకు పోరాట పటిమకు దిక్సూచి చూపించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా హాఫీజ్‌పేట్‌లో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు . ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ, దసరా పండగలు

### ఎంపీ ఆర్ కృష్ణయ్య, బిజెపి రాష్ట్ర కార్యదర్శి విజయలక్ష్మి



సికింద్రాబాద్, సెప్టెంబర్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ దసరా పండగ లు అని ఎంపీ ఆర్ కృష్ణయ్య, బిజెపి రాష్ట్ర కార్యదర్శి విజయలక్ష్మి లు అన్నారు. దసరా పండగ అనంతరం మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నిర్వహించు అలై బలై కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఎంపీ ఆర్ కృష్ణయ్యకు తన నివాసంలో కలిసి విజయలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండగ అంటేనే కష్ట సఖాలు అని, అన్నీ మరిచి ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకునే పండుగ అని తెలిపారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఈ పండుగను అత్యంత వైభవంగా నిర్వహిస్తారని ప్రతి ఒక్కరు అలైబలై అంటూ ఆలింగణం చేసుకొని సోదర భావాన్ని పెంపొందించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జా కృష్ణ,రవి కుమార్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు శాఖలో మరో లంచావతారి



కేపీహెచ్‌బీకాలనీ: దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్)లో మరొక లంచావతారి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఏసీబీ సీటీ రేంజ్ యూనిట్-1 అధికారులు వివరాల ప్రకారం.. గచ్చిబౌలి డివిజన్ పరిధి వసంతనగర్ విద్యుత్తు ఉప కేంద్రంలో ఎ.శ్రీకాంత్‌గౌడ్ నాలుగేళ్లుగా జూనియర్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఎన్‌ఆర్ఎస్ఏ కాలనీలో ఓ వినియోగదారుడి ఇంటికి సంబంధించి 5 కిలోవాట్ లోడ్‌ను 11 కిలోవాట్ వరకు పెంచేందుకు శ్రీకాంత్‌గౌడ్ రూ. 30వేలు లంచం డిమాండ్ చేశాడు. శుక్రవారం ఎన్‌ఆర్ఎస్ఏ కాలనీలో రూ. 11వేలు తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి 10 మంది అధికారుల బృందంతో పట్టుకున్నారు. శ్రీకాంత్ గౌడ్‌ను నాంపల్లిలోని ఏసీబీ కార్యాలయానికి తరలించారు.

## ఓయూలో యూనివర్సిటీ సమస్యలు, అభివృద్ధిపై విద్యాకమిషన్ బహిరంగ విచారణ....

### ఉస్మానియా యూనివర్సిటీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.....

### తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి....



సికింద్రాబాద్, సెప్టెంబర్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యారంగంలో సమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యాకమిషన్ చైర్మన్, సభ్యులు శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీలో పర్యటించారు. యూనివర్సిటీ పరిపాలనా భవనంలో ఓయూ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఓయూ పై సమగ్ర సమాచారాన్ని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి వివరించారు. ఓయూ అభివృద్ధి కోసం తాము చేస్తున్న పనులు, ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం గురించి మాట్లాడారు. మౌళిక వసతుల కల్పన, అధ్యాపకుల నియామకాలు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం సహా ఓయూను క్లోస్డ్ క్యాంపస్ గా తీర్చిదిద్దేందుకు అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం నుంచి కోరుకుంటున్నట్లు ప్రొఫెసర్ కుమార్ వివరించారు.

అనంతరం యూనివర్సిటీ సెనెట్ హాల్లో జరిగిన బహిరంగ సమావేశంలో.. ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఒప్పంద, పార్ట్ టైం అధ్యాపుకులు, పరిశోధక విద్యార్థులు, ఉద్యోగులు, విద్యార్థులు, కాంట్రాక్టు ఉద్యోగులు దాదాపు 200 మందికి పైగా పాల్గొన్నారు. ఆయా విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తూ 30 మందికి పైగా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ...ఓయూ బహిరంగ విచారణలో సేకరించిన సమాచారం ఆధారంగా ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని చెప్పారు. తమ దృష్టికి వచ్చిన పలు సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని అన్నారు. అన్ని వర్గాలు ఓయూను క్లోస్డ్ క్యాంపస్ గా చేయాలని కోరుకుంటున్నారని, ఇందుకోసం జీహెచ్ఎంసీ సహా ఆయా ప్రభుత్వ విభాగాల సమన్వయంతో క్లోస్డ్ క్యాంపస్ దిశగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంట్రాక్టు ఉద్యోగులను కొనసాగిస్తూనే, అధ్యాపకుల నియామకాల కోసం ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు హాస్టల్లను ఖాళీ చేయించే విధంగా త్వరలోనే ఓయూ అధికార యంత్రాంగాన్ని ఆదేశిస్తామని స్పష్టం చేశారు. విద్యా ప్రమాణాల మెరుగుదలపైన దృష్టి సారించాలని కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్ విశ్వేశ్వర్ రావు సూచించారు. విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని... అవసరమైన ప్రతిపాదనలు పంపిస్తే తాము కూడా ముఖ్యమంత్రి తో మాట్లాడుతామని కమిషన్ సభ్యులు డాక్టర్ చారగొండ వెంకటేశ్ హామీ ఇచ్చారు. ఇప్పటికే అన్ని విశ్వవిద్యాలయాల్లో బహిరంగ విచారణ జరిపామని, త్వరలోనే మహిళా విశ్వవిద్యాలయం సందర్శించిన తర్వాత ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు కమిషన్ సభ్యులు జోత్స్న శివారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య నరేష్ రెడ్డి, ఓఎస్డీ ఆచార్య జితెందర్ కుమార్ నాయక్ తదితరులు హాజరయ్యారు.

# పెన్షన్ దారుల సన్నాహక సదస్సు

**రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాలి....**

**నవంబర్ లో పెన్షన్ దారుల మహాగర్జన ఛలో హైదరాబాద్....**

**మంద కృష్ణ మాదిగ....**



సికింద్రాబాద్, సెప్టెంబర్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచాలని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం సీతాఫల్మండి లోని బిఎన్ఆర్ గార్డెన్లో వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో సన్నాహక సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరై మాట్లాడారు. వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు 4000/- వికలాంగుల కు 6 వేలు పెన్షన్ ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవ్వకుండా మోసం చేశాడని అన్నారు. 2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు , మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగా హామీ ఇచ్చారన్నారు. ఈ నెల ఓటు వేయండి, వచ్చే నెల నుండే పెన్షన్ తీసుకోండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఓటు వేశాక ముఖ్యమంత్రి అయి పెన్షన్ దారులందర్నీ ఘోరంగా మోసం చేశాడని విమర్శించాడు. రేవంత్ రెడ్డి చేసిన మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు. 50 లక్షల పెన్షన్ దారుల పక్షాన వికలాంగుల హక్కుల పోరాట సమితి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పోరాటం చేస్తుందన్నారు. వెంటనే పెన్షన్ లను పెంచి ఇవ్వాలని, కొత్త పెన్షన్ దారులకు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశాడు. పెన్షన్లు పెంచకపోతే చలో హైదరాబాద్ నవంబర్ లో పరేడ్ గ్రౌండ్ లో లక్షలాది మందితో మహా గర్జన నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ హైదరాబాద్ ఇంచార్జ్ అందే రాంబాబు, అందే దయామని ,కళాజ్యోతి, వాణి, సంతోషి,సరిత , అనిత, నాగమణి, ఎమ్మార్పీఎస్ సికింద్రాబాద్ ఇన్చార్జ్ డప్పు మల్లికార్జున్ మాదిగ. ఎమ్మెస్ పి మెట్టుగూడ డివిజన్ అధ్యక్షులు దావా శివప్రసాద్ మాదిగ, నాయకురాలు సూరారం సుజాత మాదిగ, పాక శ్రీహరి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం.....

### అదం సంతోష్ కుమార్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జి అదం సంతోష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సీతాఫల్ మండి లోని సుభాష్ చంద్రబోస్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు అదం సంతోష్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా ఎదురుచూసిన పేదలకు డబల్ బెడ్ రూమ్ లు ఇప్పించడం తన జీవితంలో ఒక గొప్ప అదృష్టంగా భావిస్తున్నానన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో కనిపించిన ఆనందం చెప్పలేనిది అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాను అన్నారు. పేదల సంక్షేమం దిశగా మరిన్ని కార్యక్రమాలను చేపడతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అభిషేక్, అనిల్ కుమార్, రవి చంద్ర కుమార్, బ్రహ్మాజీ, జలేందర్ రెడ్డి, అమర్నాథ్ గౌడ్, సందీప్ రాజ్, శిల్పచారి, గంట రాజు, కిషోర్ యాదవ్, లబ్ధిదారులు బ్యాంకు రమేష్, ఐసాక్, రాజు, షీలా, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## విజయ డైరీ ప్రభుత్వ స్కూలును కాపాడండి

**డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డికి వినతి....**

**బడిని కాపాడుతామంటూ హామీ....**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): విజయ్ డైరీ క్వార్టర్స్ పరిధిలో గల ప్రభుత్వ బాలికల ప్రైమరీ స్కూల్ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో, విజయ్ డైరీ యాజమాన్యం ఈ పాఠశాలను తరలించాల్సిందిగా స్కూల్ యాజమాన్యానికి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిణామం నేపథ్యంలో స్కూల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, సిపిఐ, సిఆర్పిఎఫ్ స్కూల్ మేనేజ్మెంట్ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి లను తార్నాకలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. విజయ్ డైరీ క్వార్టర్స్లోని ఈ గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ దశాబ్దాలుగా స్థానిక పేద ప్రజల పిల్లలకు విద్యను అందిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఈ పాఠశాలను తరలిస్తే, వందలాది పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని, తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్పించే స్థోమత లేనందున అనేక మంది చిన్నారులు చదువు మానేసి చైల్డ్ లేబర్ వైపు వెళ్లే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మత శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను, బడులను బలోపేతం చేయడం, కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తప్పకుండా విజయ డైరీ స్కూల్ ను అక్కడి నుంచి తరలించకుండా, స్కూల్ కి శాశ్వత భవనం ఏర్పాటు చేసేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

**స్కూల్ ను తరలిస్తే ఆందోళన తప్పదు.**

**- సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్....**

దశాబ్దాలుగా కొనసాగుతున్న పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది అనే సాకుతో స్కూలును తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అన్నారు. అదే జరుగుతే బస్తీ పిల్లల భవిష్యత్తు అంధకారంలో పడుతుందని, వారంతా విద్యకు దూరమై బాల కార్మికులుగా మారే అవకాశం ఉంది కావున స్కూలు యధావిధిగా కొనసాగించి విజయ డైరీ స్కూల్ కి శాశ్వత భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనియెడల స్థానిక బస్తి ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మల్లికార్జున్ రెడ్డి, పవన్ రాజ్, ప్రభాకర్, నాయకులు కాంపల్లి శ్రీనివాస్, కొమురెల్లి బాబు, సిఆర్పిఎఫ్ జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మీనారాయణ, శ్రీహరి ,గౌస్ దస్తగిరి,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 26 (వాయిస్ టుడే): దేవి అమ్మవారి నవరాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గోపి నగర్ కాలనీలో నాగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి నీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ఆయువు ఆరోగ్యాలతో,ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ యువ నాయకులు, పాపి రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళ చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### పటాన్చెరులో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

పటాన్చెరు : గడిలపై గళమెత్తి, తెలంగాణ రాష్ట్రంలో భూ పోరాటానికి నాంది పలికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించి మహిళా చైతన్యానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ పేరును హైదరాబాదులోని మహిళా విశ్వవిద్యాలయానికి నామకరణం చేశారని గుర్తు చేశారు. వారి వారసులకు సైతం సముచిత గౌరవం కల్పించారని పేర్కొన్నారు. ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకటేష్, రజక సంఘం అధ్యక్షుడు మహేష్, తదితరులు పాల్గొన్నారు



## నకిలీ ఆర్టిస్ట్ల సభ్యత్వం తొలగించాకే ఎన్నికలు నిర్వహించాలి....

**లేబర్ కమిషనర్ జోక్యం చేసుకోవాలి....**

**తెలంగాణ సినిమా వేదిక....**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): నకిలీ ఆర్టిస్ట్ ల సభ్యత్వం తొలగించాకే ఎన్నికలు నిర్వహించాలనీ, ఈ విషయంపై లేబర్ కమిషనర్ జోక్యం చేసుకోవాలని తెలంగాణ సినిమా వేదిక రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం లేబర్ కమిషనర్ కు లేఖ రాశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేదిక గౌరవ అధ్యక్షుడు ప్రఫుల్ రాంరెడ్డి, అధ్యక్షుడు లారా, కార్యదర్శి మోహన్ బైరాగి, తెలంగాణ క్రాంతి దళ్ నేతలు పృథ్వీ రాజ్, విఠల్ లు మాట్లాడారు. తెలుగు డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ లో వెల్లంకి శ్రీనివాస్, కేడి రాజు, నరసింహారెడ్డి ల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని అన్నారు. దాదాపు పది సంవత్సరాలుగా యూనియన్ లో సభ్యత్వాలు డబ్బు, సభ్యత్వాలు రెన్యువల్ ల డబ్బులు లెక్కలు వాటి వివరాలు చూపించండి అని అడిగితే అడిగిన వారిపై దౌర్జన్యాలు చేస్తున్నారని, మా వెనకాలే గంజాయి బ్యాచ్ ఉందని బెదిరిస్తున్నారని, ఇట్టి విషయంపై గతంలోనే తెలుగు సినిమా డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ సభ్యులు వినతి పత్రం అందించి, తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. లేబర్ ఆఫీసులో అన్ని విషయాలు చర్చించామని మాట్లాడుకున్నామని ఎన్నికలు జరుపుతామని బెదిరిస్తున్నారన్నారు. తక్షణమే లేబర్ కమిషన్ స్పందించి తెలుగు డిజిటల్ ఆర్టిస్టు యూనియన్ లో సభ్యత్వాలు డబ్బుల విషయము లెక్కల విషయము తేలేవరకు ఎన్నికలను వాయిదా వేయాలని తమ జోక్యం చేసుకోవాలని కోరుతున్నామన్నారు. ఆర్టిస్ట్ లు కానివారికి వందల్లో నకిలీ సభ్యత్వాలు ఇచ్చారని, ఆ నకిలీ సభ్యత్వాల వ్యవహారం తేల్చకే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. దేనిపక్షంలో తీవ్ర నిరసన ను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కస్తూరి శ్రీనివాస్, తుల్జా రెడ్డి,గోవిందరాజు,భద్ర, నర్సింగ్, రాకేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.



## పి జే ఆర్ మైదానంలో బతుకమ్మ ఉత్సవాలు

### నిర్వహించిన బిఆర్ఎస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునిత గోపినాథ్..

జూబ్లీహిల్స్ 26 సెప్టెంబర్ (వాయిస్ టుడే): ప్రతిరోజు తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి రోజుకు ఒక తీరు నైవేద్యములు సమర్పించి మహిళలంతా ఎంతో ఉత్సహంగా బతుకమ్మ పండుగ జరుపుకోవడం ఆటలు ఆడడం వారి మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని టిఆర్ఎస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ అన్నారు. బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఆరవ రోజు అట్ల బతుకమ్మ ను పురస్కరించుకొని

బోరబండ పీజేఆర్ మైదానంలో మాగంటి సునీత ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న మహిళలకి కానుకలు తమ చేతుల మీదగా అందించారు.. మహిళలు పాటలు, నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్.. వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్ వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదిప్య రావు బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# దక్షిణ మధ్య రైల్వే విజిలెన్స్ వీక్ ఉపన్యాస కార్యక్రమం




సికింద్రాబాద్, సెప్టెంబర్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): దక్షిణ మధ్య రైల్వే విజిలెన్స్ విభాగం ఆద్వర్యంలో ఎల్లప్పుడూ నైతికతతో అప్రమత్తంగా ఉండండి అనే అంశంపై శుక్రవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలోని ఆడిటోరియంలో ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. రైల్వే విజిలెన్స్ విభాగం నిర్వహించనున్న "విజిలెన్స్ అవేర్నెస్ వీక్ 2025కార్యక్రమంలో భాగంగా ఈ ఉపన్యాస కార్యక్రమాన్ని మూడు నెలల ముందస్తు ప్రచారంలో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ కార్పొరేట్ కోచ్ , మేనేజ్మెంట్ కన్సల్టెంట్ హిమాన్షు విష్ణోయ్ మాట్లాడుతూ... సంస్థాగత విలువలు, నైతికత , సమగ్రత అంశాలపై వివరంగా ప్రస్తావించారు. సంస్థాగత నైతిక అంచనాలను అర్థం చేసుకోవడం, నైతిక ఇబ్బందులు , సందిగ్ధతలను ఎదుర్కోవడం వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకోవడానికి అనుసరించాల్సిన సరైనమార్గాలపై చర్చించారు. సంస్థాగత నిర్ణయాలు తీసుకునేటప్పుడు అత్యున్నత సమగ్రత ప్రమాణాలను పాటించడం ప్రాముఖ్యతను సవివరమైన ఉదాహరణాలను ఇస్తూ కేస్ స్టడీలతో పాటు చర్చించారు. ప్రజా జీవితంలో అత్యున్నత నైతికత , సమగ్రతను కొనసాగించే అలవాటును పెంపొందించాలన్నారు. దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్ మాట్లాడుతూ "స్వచ్ఛత హీ సేవ" కార్యక్రమం కింద పరిశుభ్రత ప్రచారం "విజిలెన్స్ అవగాహన ప్రచారం" మధ్య భావసారూప్యత ప్రాముఖ్యతను వివరించారు. ఇటువంటి ప్రచార లక్ష్యాలను సాధించడానికి వ్యక్తులు తమ ఆలోచన స్వీయ మనసుతో స్వీకరించినప్పుడు ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం అవుతాయని ఆయన నొక్కి చెప్పారు.

# గీతంలో ఘనంగా ప్రారంభమైన ప్రిన్సిపాల్స్ కొలోక్వియం

## పీఎస్ పీఏ సహకారంతో నిర్వహణ

## దేశవ్యాప్తంగా తరలి వచ్చిన 150 మంది ప్రధానోపాధ్యాయులు




వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : జాతీయ పాఠశాల ప్రిన్సిపాల్స్ శిఖరాగ్ర సదస్సు ప్రిన్సిపాల్స్ కొలోక్వియం-2025 పేరిట హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ప్రారంభమైంది. ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ (పీఎస్ పీఏ) సహకారంతో నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల సంగోష్ఠిలో పాల్గొనేందుకు గాను దేశవ్యాప్తంగా ఉన్న సీబీఎస్ఈ, ఐబీ, జాతీయ పాఠశాలలకు చెందిన 150 మంది ప్రిన్సిపాల్స్ తరలివచ్చారు. 'ఉన్నత విద్యను తిరిగి ఊహించుకోవడం: నాయకత్వం, విధానం, ఆచరణ' ఇతివృత్తంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో బలమైన విద్యా పర్యావరణ వ్యవస్థ కోసం పాఠశాలలు, ఉన్నత విద్య, పరిశ్రమలను అనుసంధానించే కార్యాచరణపై చర్చించనున్నారు.

తొలుత, పీఎస్ పీఏ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ స్వాగత ప్రసంగం చేయగా, గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ ఈ రెండు రోజుల కార్యక్రమ వివరాలను తెలియజేశారు. హైదరాబాదులోని రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై 'వేగంగా మారుతున్న ప్రపంచంలో నీతి, విలువలతో నడిచే నాయకత్వం' అనే అంశంపై ప్రసంగించారు. '2047కి అభివృద్ధి చెందిన భారత్ ను రూపొందించడం: పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలను సమన్వయం చేయడం' అనే అంశంపై గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ఉపన్యసించారు.

'తదుపరి తరం శాస్త్రవేత్తలను పెంపొందించడం: పాఠశాలల్లో ఉత్సుకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడం' అనే అంశంపై ఐఐటీ ఢిల్లీ ప్రొఫెసర్ సయ్యద్ ఇ. హస్నైన్ ప్రసంగించారు. 'బలమైన పునాదులను నిర్మించడం: పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమల భవిష్యత్తును ఎలా రూపొందిస్తాయి' అనే అంశంపై లోక్ సత్తా వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు, ఎన్ఎస్ఏబీ సభ్యుడు డాక్టర్ జి. సతీష్ రెడ్డి 'జాతీయ అభివృద్ధి కోసం సైన్సు, టెక్నాలజీని ఉపయోగించడం'పై ఉపన్యసించారు. 'డిజిటల్ భవిష్యత్తు కోసం విద్యా నాయకులను శక్తివంతం చేయడం'పై పాన్ ఫిష్ సొల్యూషన్స్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ అనురాధరావు తన ఆలోచనలను పంచుకున్నారు. గ్రీస్ విద్యావేత్త, పరిశోధకురాలు డాక్టర్ రాయినా లాంపా 'స్టెమ్ (STEM) విద్యలో సాంకేతికత, ఆవిష్కరణలు పెంచడం' అనే అంశంపై ప్రసంగించారు.

జ్యోతి ప్రజ్వలనతో ఆరంభమైన ఈ సంగోష్ఠిలో ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, డీన్-కోర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి కూడా తన అనుభవాలను పంచుకున్నారు. పాఠశాల నుంచి స్థిరమైన ఉపాధి వరకు ప్రయాణంలో ఉన్న అవరోధాలపై ఆలోచింపజేసే చర్చ జరగ్గా, విద్యా ఆడిటర్ డాక్టర్ సవిత లక్ష్మణ్ సమన్వయం చేశారు. ఇక చల్లని సాయంత్రం ఆహ్లాదకరమైన సంగీతం, పలు కథనాలు, సంభాషణలతో ఒకరిని మరొకరు పరిచయడం చేసుకోవంతో తొలిరోజు సంగోష్ఠి ముగిసింది.



# తిరుగుబాటు తత్వానికి, ప్రతిఘటన పోరాటానికి స్ఫూర్తి ఐలమ్మ..

**బహుజనుల కోసం బంధుకులు పట్టి..**

**సమానత్వం కోసం పోరాడిన వీరనారి..**

**ఆ మహనీయుల స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం : నీలం మధు ముదిరాజ్..**


**చిట్కుల్ లో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు..**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పెత్తందారుల చేతిలో అణిచివేయబడ్డ వర్గాలకు తిరుగుబాటు తత్వాన్ని నేర్పించి ప్రతిఘటించే పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని చిట్కుల్ లోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగదనుల అమరత్వమేనని ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరలు జమీందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధి చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని చిట్కుల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆ మహనీయుల త్యాగఫలంతో వారు ఇచ్చిన స్ఫూర్తితో సిద్ధించిన తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మహనీయుల ఆశయాల కనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలని సంకల్పంతో హైదరాబాద్ లోని మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందన్నారు. రేవంతన్న స్ఫూర్తితో సబ్బండ, బడుగు బలహీన వర్గాల హక్కులకే పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, మాజీ %జుఖుఎం% చైర్మన్ నారాయణ రెడ్డి, మహేష్, సత్తయ్య, నర్సింలు, అర్జున్, గోపాల్, కిషోర్, చంద్రశేఖర్, రజక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# అలయ్ బలయ్ కి రావాలి....

**తలసానికి బండారు విజయలక్ష్మి ఆహ్వానం....**



సికింద్రాబాద్, సెప్టెంబర్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ సంస్కృతిని తెలిపేలా నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమానికి రావాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను బండారు విజయలక్ష్మి ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను అలయ్ బలయ్ చైర్ పర్సన్ బండారు విజయలక్ష్మి కలిసి అక్టోబర్ 3 వ తేదీన నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ ఆహ్వానం అందజేశారు. ప్రస్తుత హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రారంభించిన అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఆమె కుమార్తె బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తూ వస్తున్నారు. తెలంగాణ కళలు, వంటకాలు, సాంప్రదాయాలను తెలిజెప్పే విధంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తుండటం పట్ల ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆమెను అభినందించారు.



# మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో సంగారెడ్డిలో ముఖ్య కార్యకర్తల సమావేశం.

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు, అలాగే MRPS మరియు MSP నాయకులకు కొత్త బాధ్యతలు అప్పగించారు.

**అక్టోబర్ 6 నుండి నిరసన దీక్షలకు పిలుపు**

అక్టోబర్ 6 నుండి నవంబర్ 6వ తేదీ వరకు జిల్లా కలెక్టరేట్లు, మండల MRO కార్యాలయాల వద్ద MRPS, VHPS (విద్యా హక్కుల పోరాట సమితి) ఆధ్వర్యంలో నిరసన దీక్షలు జరపాలని నేతలు పిలుపునిచ్చారు.

**కొత్త బాధ్యతలు అప్పగింత**

ఈ సమావేశంలో MRPS, MSP (మహాజన సోషలిస్టు పార్టీ) నాయకులకు జిల్లా బాధ్యతలు అప్పగిస్తూ నియామక పత్రాలను అందజేశారు. పటాన్చెరు మండలం నుండి బండ రాజు మాదిగ MRPS సంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు.

క్యాసారం నటరాజ్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ సంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. కొంగరి కృష్ణ మాదిగ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్లు V. S. రాజు, రామరాపు శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మైసగాళ్ల బుచ్చేంద్ర (MMS), రాష్ట్ర నాయకురాలు పెద్ద గీత మాదిగ, పటాన్చెరు నియోజకవర్గం ఇంచార్జి ఫొటోళ్ల వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# జమ్మి చెట్టు కార్యక్రమాన్ని నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

హైద్రాబాద్ (వాయిస్ టుడే):ఊరు ఊరికో జమ్మి చెట్టు.. గుడి గుడికో జమ్మి చెట్టు కార్యక్రమం లో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన యాదాద్రి లక్ష్మీ నర్సింహా స్వామి వారి ఆలయ పరిధిలో హరితసేన ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ ముఖ్యర్ల సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆలేరు మాజీ MLA గొంగిడి సునిత జమ్మి మొక్కను నాటారు. గొంగిడి సునిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వృక్షం జమ్మిని ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు.వేదకాలం నుంచి అత్యంత ప్రతిష్ట కలిగిన చెట్టుగా, భక్తి పూర్వకంగా అందరూ పూజించుకునే జమ్మి చెట్లును తెలంగాణ రాష్ట్ర వృక్షంగా ప్రభుత్వం గుర్తించింది. అయితే అనేక కారణాలతో అంతరించిపోతున్న జమ్మి చెట్లను దాని విశిష్టత రీత్యా ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో ఉండేలా.. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ తరపున ఊరు ఊరుకో జమ్మి చెట్టు %-% గుడిగుడికో జమ్మి చెట్టు నినాదాన్ని జోగినపల్లి సంతోష్ కుమార్ సంతోష్ కుమార్ గారు తీసుకున్నందుకు అందరి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో హరితసేన మహిళా విభాగం అధ్యక్షులు మాధురి వెంకటేష్ గారు, హరితసేన రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, చేప్యాల రాజేశ్వర్ రావు హరితసేన, ఆకుల గణేష్, శరశి రాజేష్, హరిబాబు, నవీన్, వెంకటేష్, మచ్చ భరత్, BRS పార్టీ సీనియర్ నాయకులు అశోక్, మాజీ ZPTC కర్రె వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ స్థలం, భవన నిర్మాణం కొరకు పిఏసి చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి వినతి పత్రం

కూకట్ పల్లి, సెప్టెంబర్ 26(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి అందజేసిన కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు. -కూకట్పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ. కూకట్పల్లి ప్రెస్ క్లబ్ స్థలం, భవన నిర్మాణం కొరకు కూకట్ ఫల్లి నియోజకవర్గం పిఏసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ స్థలము, భవనం లేక ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా విలేకరులు ప్రెస్ మీట్లు, యూనియన్ మీటింగులు, సమస్యల గురించి చర్చించుకుందామంటే సరైన షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఇక్కడ కొందరు జర్నలిస్టుల ఐక్యత లోపమో మరి ఇంకేదైన కారణమో ఇప్పటి వరకు ఏ జర్నలిస్టు ప్రెస్ క్లబ్ కొరకు ఆలోచన చేయలేదు. అలాగే విలేకరులను సంఘటితం చేయలేక పోయారని ఆయన వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సానుకూలంగా స్పందిస్తూ కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీ నాగుల అంజిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.లక్ష్మి, సభ్యులు అనిల్ కిషోర్, బాలాపురం శ్రీధర్ పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు జాతీయ రహదారిన ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న DSP ప్రభాకర్




రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి 65వ జాతీయ రహదారిపై ప్రవహిస్తున్న వరద నీరు. ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్ నుంచి రుద్రారం వరకు భారీగా ట్రాఫిక్ జామ్. సంగారెడ్డి నుంచి ఇస్నాపూర్ వరకు రోడ్డుకు రెండు వైపుల కిలోమీటర్ల మేర భారీగా ట్రాఫిక్ జామ్. తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు. వరద నీళ్లలోనే ట్రాఫిక్ ను క్లియర్ చేస్తున్న పోలీస్ సిబ్బంది. వాహనదారులు నాన ఇబ్బందులు పడుతుంటే కనీసం అటువైపు కూడా చూడని ఇరిగేషన్ అధికారులు. సంఘటనలో ట్రాఫిక్ దారులకు ఇబ్బంది కలగకుండా డీఎస్పీ ప్రభాకర్, సీఐ వినాయక రెడ్డి, ట్రాఫిక్ సిఐ లాలూ నాయక్ పోలీస్ సిబ్బంది చేరుకుని వాహనదారులకు ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు.



# పీజేఆర్ ఫౌండేషన్ బతుకమ్మ వేడుకలకు ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని నెక్లెస్ రోడ్డులో జరిగిన బతుకమ్మ వేడుకలకు ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. పీజేఆర్ కూతురు ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి ఆహ్వానం మేరకు ఉప్పల్ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్రెడ్డి వెళ్లి బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ రెడ్డి,చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తోపాటు ఇతర కార్పొరేటర్లతో కలిసి రజితాపరమేశ్వర్రెడ్డి బతుకమ్మ ఆటా, పాటా కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరూ కలిసి బతుకమ్మ ఆటను ఆడారు.



# తెలంగాణ సాయుధ రైతాంగ తొలి పోరాట యోధురాలు ఐలమ్మ జయంతి వేడుకలు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 26(వాయిస్ టుడే) తెలంగాణ సాయుధ రైతాంగ తొలి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆమె చూపిన బాట నేటికీ అనుసరణీయమని టిపిసి ఉపాధ్యక్షుడ, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జయంతిని పురస్కరించుకుని కూకట్ పల్లి, మూసాపేటలో ఆమె విగ్రహాలకు పూలమాలలు వేసి రమేష్ ఘనంగా నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో దుష్టశక్తులపై ఐలమ్మ పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, యాదగిరి, సత్యనారాయణ, నరసింహ యాదవ్, రాజు, తూము సంతోష్, శివ చౌదరి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం సర్వ సభ్య సమావేశం

**పాలక వర్గం కాలపరిమితిని పొడిగించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కు సభ్యుల ధన్యవాదాలు**

**గోదాం నిర్మాణానికి సహకరించాలని ఐ మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి**

**రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించాలి**

**సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణా రెడ్డి**



చిగురుమామిడి (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల సహకార సంఘం అర్థ వార్షిక మహాసభ సింగిల్విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించడం జరిగింది. మహా జన సభలో సంఘం కార్యనిర్వహణ అధికారి కాటం నరసయ్య అర్ధ వార్షిక నివేదికను సభకు వివరించారు. దానికి సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సంఘం పరిధిలో సభ్యులకు 10 కోట్ల 18 లక్షల 37వేల రూపాయలను క్రాప్ లోన్ మరియు 3 కోట్ల 35 లక్షల 49 వేల రూపాయల దీర్ఘకాలిక మరియు కర్షక మిత్ర లోన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అర్హులైన సభ్యులందరు సంస్థలో లోన్ తీసుకొని వారు ఆర్థిక అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. గత యాసంగి సీజన్లో సంఘ పరిధిలోని 8 గ్రామాలలో మొత్తం 1 లక్ష 33 వేయిల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. చిగురుమామిడి మండల పరిధిలో స్థలం కేటాయించి గోదాం నిర్మాణానికి సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి చేసారు. చిగురుమామిడి, ఇందుర్తి, రేకొండ సెంటర్ ల ద్వారా రైతులకు ఎరువులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు కరివేద మహేందర్ రెడ్డి, తాళ్ళపెల్లి తిరుపతి, కూతురు రవీందర్ రెడ్డి, పోతరవేని శ్రీనివాస్, చాడ శ్రీధర్ రెడ్డి, పేరాల లక్ష్మీ, బండి లక్ష్మి, సంఘ సెక్రెటరీ కాటం నర్సయ్య, సంఘ సిబ్బంది శ్రీనివాస్, కుమారస్వామి, లింగయ్య, పవన్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా

**డబల్ బెడ్ రూమ్ల పోరాటానికి వివిధ పార్టీల సంఘీభావం**

తొర్రూరు, సెప్టెంబర్ 26 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంలో నిర్మాణం పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇల్లు లేని నిరుపేదలకు వెంటనే పంచాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్ డిమాండ్ చేశారు. శుక్రవారం 8వ రోజులుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేద మహిళలు చేస్తున్న పోరాటానికి మద్దతుగా సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, బహుజన సమాజ్ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇండ్ల పోరాటానికి మద్దతుగా హాజరైన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తోరూర్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, బహుజన సమాజ్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈదునూరి ప్రసాద్ లతో కలిసి బొల్లం అశోక్, ఎండి యాకూబ్ లు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర గత ఎనిమిది రోజులుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో కలిసి బతకమ్మలతో నిరసనలు తెలుపుతుంటే దున్నపోతు మీద వాన పద్ధతి చందంగా ప్రభుత్వం అధికారుల తీరు ఉందని విమర్శించారు. నేడు అనగా శనివారం రెండు పడక గదుల ఇండ్లు పంపిణీ చేయాలని ఆర్డీవో కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహాధర్నాను ఇండ్లు లేని నిరుపేద లబ్ధిదారులు పలు పార్టీల నాయకులు యువకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మద్దతు తెలిపిన సిపిఐ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బీఎస్పీ పార్టీల నాయకులు ఎల్లవేళలా మా మద్దతు మీకు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జమ్ముల శ్రీనివాస్, దోనుక దర్గయ్య, మర్క సాంబయ్య, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ శోభ, ధర్మన్న, అరుణ, రాధ, సాయిలు, వరలక్ష్మి, షమీనా, అమీనా, మంజుల, అఖిల్, భవాని, రేణుక, ఇల్లు లేని లబ్ధిదారులు గడ్డల మల్లయ్య, రేవూరి శీను, శ్రీలత, మంగళపల్లి కృష్ణ, 300 మంది ఇల్లు లేని లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## మాగంటి సునీత గెలుపునకు కృషి చేస్తాం: దాస్యం

**గోపీనాథ్ సేవలు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు మరువరు**

**జూబ్లీహిల్స్ అభ్యర్థికి శుభాకాంక్షలు తెలిపిన దాస్యం**

హనుమకొండ, వాయిస్ టుడే: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత గెలుపునకు కృషి చేస్తామని మాజీ ఛీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో, త్వరలో జరుగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన సతీమణి మాగంటి సునీత ను బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో మాగంటి సునీత గోపీనాథ్ ను హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో శుక్రవారం దాస్యం వినయ్ భాస్కర్ పార్టీ శ్రేణులతో కలిసి బొకే ను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ దివంగత గోపీనాథ్ సేవలు జూబ్లీహిల్స్ ప్రజలు, గులాబీ శ్రేణులు, కేసీఆర్, కేటీఆర్ మరువరని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, రెహ్మత్ నగర్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉన్నారు.

## క్రెడాయి ఆధ్వర్యంలో మారథాన్ నిర్వహించడం అభినందనీయం

**వారసత్వ కట్టడాల పరిరక్షణ, యువతలో ఆరోగ్యంపై చైతన్యం**

**మారథాన్ పోస్టర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే నాయిని**




హనుమకొండ, వాయిస్ టుడే: వారసత్వ కట్టడాల పరిరక్షణతో పాటు యువతలో ఆరోగ్యంపై చైతన్యం పెంచే విధంగా క్రెడాయి ఆధ్వర్యంలో మారథాన్ నిర్వహించడం అభినందనీయం అని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. త్రినగరిలో క్రెడాయి మరియు తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ రన్నర్ అసోసియేషన్ సౌజన్యంతో నవంబర్ 23 వ తేదీన జరిగే హాఫ్ మారథాన్ (21.100 కీ.మీ)లో ప్రజలు నగర వాసులు స్వచ్ఛతంగా పాల్గొని విజయవంతం చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హాఫ్ మారథాన్ పోస్టర్ ని క్రెడాయి ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ ఒక హెరిటేజ్ సిటీ,ఇలాంటి మారథాన్ల ద్వారా ప్రపంచానికి మన సంపదను చూపించవచ్చని ఎమ్మెల్యే నాయిని అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన నగరంలో నిర్వహించే మారథాన్ లో పెద్ద సంఖ్యలో ఉత్సహావంతులు పాల్గొనాలని కోరారు. ఈ మారథాన్ లో 5 కిమీ,10 కిమీ, 21.100 కిమీ భాగాలుగా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, క్రెడాయి సంస్థ వరంగల్ అధ్యక్షులు నాయిని అమరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి, రజినీకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాఖమూరి అమరేందర్, సంయుక్త కార్యదర్శి వెంకట మల్లారెడ్డి, క్రెడాయి రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ పొద్దుటూరి రిక్షిత్ రెడ్డి, తెలంగాణ రన్నర్ అసోసియేషన్ అధ్యక్షులు సోమ జగన్ మోహన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాంబారి రవి, చరణ్, సరస్వతి, వరంగల్ రన్నర్స్ డాక్టర్ కొల్లా సుధాకర్, డాక్టర్ తులసి, రన్నర్ రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

వేములవాడ, సెప్టెంబర్ 26 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణంలో శనివారం రోజున జరిగే సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బతుకమ్మ ఘాటు దగ్గర పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రో%శీ%డి రాజు వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, కూరగాయల కొమురయ్య, పుల్కం రాజు, కట్కూరి శ్రీనివాస్, కొక్కుల రాజు, అంబాటి చందు, సాబీర్, రాజు తదితరులు ఉన్నారు.



## ఘనంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు

వేములవాడ, సెప్టెంబర్ 26 (వాయిస్ టుడే) వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది మన్మోహన్ సింగ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగర వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్తాది కృష్ణ, ఖమ్మం గణేష్ నాయకులు పుల్కం రాజు, అబ్దుల్ రజాక్, అక్కనపల్లి నరేష్, కొక్కుల రాజు, సాయిని అంజయ్య, మరిపెల్లి రాజు, తదితరులు ఉన్నారు.



## శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న మందుముల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా కాప్రా శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయంలో శ్రీ దేవీ శరన్నవరాత్రులలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పరమేశ్వర్ రెడ్డిగారు మాట్లాడుతూ– కాప్రాలో పురాతన చారిత్రక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం నిర్వహింబడుతున్న శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాలక్ష్మీ దేవీ అలంకరణలో అమ్మవారిని దర్శించికుని సహస్ర దీపోత్సవ పూజ లో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ అమ్మవారిని రోజుకొకరూపంలో అలంకరిస్తూ కొలుస్తారని. మన తెలంగాణ ప్రాంతంలో దసరా పండగ పెద్ద సంబురంగా జరుపుకుంటారన్నారు. ఉప్పల్ నియోజకవర్గం ప్రజల క్షేమం కోరుతూ అమ్మవారిని ప్రార్ధించానన్నారు. అందరికి ముందుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,ఆలయ ఈఓ కృష్ణమాచార్యులు, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్,కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగ శేషు, ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ జిల్లా ఏఎంసి డైరెక్టర్ పూర్ణ యాదవ్, జిల్లా ఏఎంసి మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, కాప్రా – ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ల కాంగ్రెస్ నాయకులు తన్నీరు శ్రీహరి,సంతోష్ చారి,సోమ్ నాథ్, కె రాజు, మూర్తుజా,అహ్మద్,భూపాల్ రెడ్డి, అజీజ్, నర్సింహా, కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ప్రశాంత్ గౌడ్, సభ్యులు ఇమ్రాన్ తదితరులు,

శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పొట్టు బాబురావు, పడమటి మల్లారెడ్డి, ఓర్ల శ్రీధర్ రెడ్డి, పబ్బతి నరేందర్ గౌడ్, ఉప్పల వినోద్ కుమార్,శ్యగ్గడి సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



## భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ

**– ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత... తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రామంతపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన చిట్యాల (చాకలి) ఐలమ్మ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ నాగేశ్వర్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగేశ్వర్ రావు, సర్వ బాబు యాదవ్, చాంద్ పాషా, సూరం శంకర్, పవన్ కుమార్, దయాకర్ రెడ్డి రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే**

చిలుకనగర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ లో తెలంగాణ మడేలయ్య రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపులకు దరఖాస్తుల స్వీకరణ షురూ

**జిల్లాలో 48 దుకాణాలు : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 26 (వాయిస్ టుడే) జిల్లాలో 2025– 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న 48 మద్యం షాపులకు శుక్రవారం నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయిందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఈ మేరకు గెజిట్ విడుదల చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని వెయిటింగ్ హాల్ లో దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 18 చివరి తేదీ ఈ నెల 26వ తేదీన టెండర్ అప్లికేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా, వచ్చే నెల 18వ తేదీ ఆఖరి గడువుగా ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. వచ్చే నెల 23వ తేదీన దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయనున్నారని పేర్కొన్నారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగను న్నాయని కలెక్టర్ తెలిపారు.



## చిగురుమామిడిలో కోతుల బెడద.. కరెంటు మీటర్లు కాలిపోయిన ఘటన

చిగురుమామిడి, సెప్టెంబర్ 26 (వాయిస్ టుడే) : చిగురుమామిడి మండల కేంద్రంలో కోతుల బెడద రోజు రోజుకి తీవ్రరూపం దాల్చుతోంది. వార్డుల వారీగా గుంపులుగా ఏర్పడి తిరుగుతున్న కోతులు ప్రజలపై దాడులకు పాల్పడుతూ భయాందోళనలు సృష్టిస్తున్నాయి. వారం క్రితం చిగురుమామిడి 1వ వార్డులో సూరం బాల్ రెడ్డి అనే వ్యక్తిని కోతి కరవడంతో ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఇంటికొచ్చిన తరువాత కూడా ఇంజక్షన్లు, మందులతో చికిత్స కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ సంఘటన మరువకముందే శుక్రవారం తెల్లవారుజామున రెండు కోతుల గుంపుల మధ్య బీభత్సమైన కొట్లాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఒక కోతి 11 కేవీ మెయిన్ లైన్ పై పడటంతో భారీ షార్ట్ సర్క్యూట్ జరిగింది. దీంతో 14 కరెంటు మీటర్లు పూర్తిగా దగ్ధమవడంతో పాటు టీవీలు, ఫ్రిజ్‌లు వంటి గృహోపకరణాలు దెబ్బతిన్నాయి. కోతుల బెడదతో విసిగిపోయిన స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరచుగా ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.



## దుర్గామాత మండప వద్ద కుంకుమ పూజలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 26: మండల వ్యాప్తంగా శ్రీ దేవి శరన్న నవరాత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బోయినపల్లి మండలం విలాసాగర్ దుర్గా మాత మంటపం వద్ద కుంకుమ పూజ ,చండీ హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విలాసాగర్ లోని శివాలయంలో శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్న నవరాత్రోత్సవంలో భాగంగ అమ్మవారి కి పెద్ద సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని కుంకుమ పూజల ను వేద పండితులచే ఘనంగా నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమంలి చేపట్టారు ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొంగు బిగించి ఉద్యమంలో దూకి..

**ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 26: బోయినపల్లి మండలంలోని దేశాయిపల్లి , అనంతపల్లి గ్రామాల్లో చాకలి ఐలమ్మ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రజక సంఘం నాయకులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి మిఠాయి పంచుకున్నారు. వెట్టి చాకిరి విముక్తి కోసం కొంగు బిగించి ఉద్యమంలో దూకి భూస్వాముల్లో వణుకు పుట్టించిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ అధ్యక్షులు మాడిశెట్టి గంగయ్య, మాజీ సర్పంచ్ మాడిశెట్టి జనార్ధన్, బత్తిని హరీష్ గౌడ్,కొంకటి దిలీప్, కట్కూరి సుధాకర్, బూరుగు మోహన్ , బత్తిని అనిల్ ,కట్కూరి ఆంజనేయులు, కుర్మా రవి, మనోహర్ , ఎం ముత్తయ్య , పొన్నాల మల్లేశం వివిధ పార్టీల, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



వాయిస్ టుడే, రాజన్న సిరిసిల్ల జిల్లా, (సెప్టెంబర్ 26) : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ మాట్లాడుతూ, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలపై తిరగబడిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు గడ్డం నర్సయ్య, కంసాల మల్లేశం, చుక్కల రాము, రమేష్, దండు శీను, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా గుడిసె సదానందం

**నేడు బాధ్యతల స్వీకరణ, అక్టోబర్ 1 నుండి పదవిలో కొనసాగుట**



రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 26): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పట్టణంలోని గల (కోర్టు ) బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా శాత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది గుడిసె సదానందం శుక్రవారం బార్ అసోసియేషన్ హాల్లో ప్రస్తుత అధ్యక్షులు గుండ రవి చేతుల మీదుగా బాధ్యతలు స్వీకరించారు. అక్టోబర్ 1 నుండి ఆయన పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ, అడ్వకేట్ల సమస్యలపై పోరాడుతానని తెలిపారు. 2025 మార్చిలో జరిగిన ఎన్నికల్లో గుండ రవి, గుడిసె సదానందం అధ్యక్ష స్థానానికి పోటీ పడగా ఇద్దరికీ చెరి సమానంగా ఓట్లు రావడంతో డ్రా పద్ధతిన చెరి ఆరు నెలలు అధ్యక్ష స్థానంలో కొనసాగాలని నిర్ణయం జరిగింది. ఆ నిర్ణయం మేరకు మొదటి ఆరు నెలలు గుండ రవి పదవిలో కొనసాగగా, 2025 అక్టోబర్ 1 నుండి 2026 మార్చి 31 వరకు గుడిసె సదానందం పదవిలో కొనసాగనున్నారు.

## కోనరావుపేట మండల కేంద్రం లో "చాకలి ఐలమ్మ" జయంతి, సందర్భంగా ఘన నివాళి



వాయిస్ టుడే, రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 26) రాజన్న సిరిసిల్ల జిల్లా లోని కోనరావుపేట మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు.

తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి,మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలిచిన ధీరవనిత,సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా ,వీరనారి విగ్రహానికి పూలమాల వేసి నివాలు అర్పించిన రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పలువురు సర్పంచులు, మాజీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

వాయిస్ టుడే, రాజన్న సిరిసిల్ల జిల్లా ( సెప్టెంబర్ 26) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణ లో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ ,చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని, బానిసత్వాన్ని బద్దలు కొట్టి సమాజానికి చైతన్యాన్ని అందించిన వీరనారి అని జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఐపిఎస్ . కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు నాగేశ్వరరావు, మధుకర్, ఆర్.ఐ లు రమేష్, యాదగిరి, ఏ. ఓ పద్మ,ఎస్.ఐ లు,పోలీస్ కార్యాలయ సిబ్బంది ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను హైదరాబాద్ పాత నగరం ఉప్పుగూడకు చెందిన శ్రీచిత్రగుప్త ఆలయ కమిటీ ప్రముఖులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయ అర్చకులు రంగాచారి, కమిటీ సభ్యులు సీ. నితీష్,సీ. రాకేష్,ఎన్. ప్రణీత్,నీ. సాయి హర్షిత్,కే. రాజు తదితరులు ఎంపీ రవిచంద్రను బీఆర్ఎస్ నాయకుడు జేన్నాయికోడే జగన్మోహన్ ఆధ్వర్యాన కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు దసరా సందర్భంగా అక్టోబర్ 2వతేదీన తమ ఆలయంలో జరిగే దేవీ నవరాత్రోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఎంపీ వద్దిరాజును ఆహ్వానించారు.



## ధీరవనిత ఐలమ్మకు ఎంపీ వద్దిరాజు ఘన నివాళులు

పెత్తందార్ల దౌర్జన్యాలను వ్యతిరేకిస్తూ ఎదురొడ్డి పోరాడిన ధీరవనిత చిట్యాల (చాకలి) ఐలమ్మకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఘనంగా నివాళులర్పించారు.ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, వ్యాపారవేత్త మరికల్ పోత సుధీర్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గాంధీ నాయక్ తదితర ప్రముఖులు ఆమె చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రెస్ మీట్‌లొ ప్రముఖులతో కలిసి ఎంపీ వద్దిరాజు



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. టీ. రామారావు,మాజీ మంత్రులు మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు,మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రవిచంద్ర, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి,శ్రవణ్ కుమార్,వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, పార్టీ నాయకులు కే. వాసుదేవ రెడ్డి, రాకేష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## బీఆర్ఎస్ కు తిరిగి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సుస్పష్టం చేశారు ఎంపీ వద్దిరాజు



రాష్ట్రంలో ఇకనుంచి ఏ ఎన్నికలు వచ్చినా, ఎప్పుడు జరిగినా తమ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సుస్పష్టం చేశారు. ఢిల్లీ పార్టీలైన కాంగ్రెస్,బీజేపీలను తెలంగాణ ప్రజలు ఆదరించే ప్రశ్నే ఉత్పన్నం కాదని,ఆ పార్టీలు ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోవడం జరిగిందన్నారు. ఎంపీ రవిచంద్ర శుక్రవారం సాయంత్రం తెలంగాణ భవన్ లో ఒక మీడియా ఛానల్ తో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనే కాకుండా, జీహెచ్ఎంసీ, అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా బీఆర్ఎస్ సునాయాసంగా గెలుస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇష్టారీతిన 432 హామీలిచ్చి,వాటిలో ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదని, యూరియా కోసం రైతన్నలు పడుతున్న ఇక్కట్లు మనమందరం ప్రతినిత్యం చూస్తూనే ఉన్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ ప్రజలకు వరప్రధాయిని అని,దీంతో బీడు భూములు సస్యశ్యామలమై 3కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని ఎంపీ రవిచంద్ర వివరించారు. బీఆర్ఎస్ తెలంగాణ కోసమే పుట్టిందని, పార్టీ అధినేత కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేశారని వివరించారు. కేసీఆర్ మహానేత అని,తెలంగాణ జాతిపిత అని, కాంగ్రెస్ 21నెలల పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ కు అపూర్వ విజయం చేకూర్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ముందు గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా.

రాజన్న సిరిసిల్ల జిల్లా ( సెప్టెంబర్ 26) రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య అన్నారు. సిరిసిల్లలోని కలెక్టరేట్ ముందు గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నా, నిరసన కార్యక్రమం చేపట్టారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిన, ఎన్నో రోజులుగా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్న పరిష్కరించడం లేదు. ఇకనైనా గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించి, మా సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

## జమ్మికుంటలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు ప్రణవ్ ఆధ్వర్యంలో మంత్రులకు వినతి

**మంత్రులు పొన్నం,శ్రీధర్ బాబుకు మేమొరండం అందజేసిన లాయర్లు.**

**సానుకూలంగా స్పందించిన మంత్రులు**

జమ్మికుంట సెప్టెంబర్ 26 (వాయిస్ టుడే): జమ్మికుంట,వీణవంక,ఇల్లందుకుంట మండలాలకు సంబంధించి జమ్మికుంటలో ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్ట్ కమ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబుకు మెమొరండం అందజేశారు లాయర్లు. శుక్రవారం రోజున హైదరాబాద్ నగరంలోని మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రులను సుమారు 30 మంది లాయర్లతో కలిసి మెమొరాండం అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ మంత్రులు ఈ విషయంపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వంగళ పవన్ కుమార్,ఎభూషి లింగారెడ్డి,నక్క సత్యనారాయణ,మొలుగూరి సదయ్య, హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నూతాల శ్రీనివాస్,రావిగంటి మధు బాబు,పిట్టల రాజేష్,అబ్బరవేణి రాజు,యంగల లింగమూర్తి,గూడేపు వంశీ కృష్ణ,గుండా వరప్రసాద్,మారపల్లి శ్రీధర్,దుడపాక శ్రీనివాస్,గోపరాజు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





